


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 01 మార్చి 2026 - పేజీలు 12




## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన కలెక్టర్

**గుంటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఒకటో తేదీ ఆదివారం జరగాల్సి ఉండగా సెలవు రావడంతో ఒకరోజు ముందుగానే శనివారం ఉదయం నగరపాలక సంస్థ పరిధిలో అంకమ్మ నగర్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ మండలం ఇన్చార్జి తహశీల్దార్ సుభాని, మున్సిపల్, డీఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు.

# నేల ఆరోగ్యం.. సాగుకు సౌభాగ్యం



### ఖరీఫ్ ప్రారంభానికి ముందే ఫలితాలు

### భూసార పరీక్షల ఫలితాలు

భూసార పరీక్షల ఫలితాలను ఖరీఫ్ ప్రారంభానికి ముందే మే 15లోగా రైతులకు అందజేసేందుకు కార్యాచరణ ప్రారంభించారు. భూసార పరీక్షలను ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్నది. ప్రధానంగా పంట పొలాల్లో సేకరించిన మట్టి పరీక్షించుకోవడం వల్ల భూమిలో ఉన్న పోషకాలు, లోపాలు రైతులకు తెలుస్తాయి. ఈ భూసార పరీక్షల ఆధారంగా పొలాల్లో నాటిన పంటలకు పోషకాలు(ఎరువులు) పెట్టుకోవడం వల్ల నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

- జిల్లాలో విస్తృతంగా భూసార పరీక్షలు
- ఖరీఫ్ ప్రారంభానికి ముందే ఫలితాలు
- 21,260 ఎకరాల్లో భూసార పరీక్షలు
- రైతులకు సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** భూమిలో పోషక విలువలు ఏ స్థాయిలో ఉన్నాయో భూసార పరీక్షలతో తెలుస్తుంది. ఫలితాల ఆధారంగా పోషకాల యాజమాన్యం చేపడితే రైతుకు మేలు, నేలకు ఆరోగ్యం, సాగుకు సౌభాగ్యం లభిస్తుంది. మిగతా 03



## రోడ్లమీద, డ్రైన్లలో వ్యర్థాలు వేస్తే అపరాధ రుసుం

### నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలో రోడ్లమీద, డ్రైన్లలో వ్యర్థాలు పడకుండా సమగ్ర పారిశుధ్య పనులు చేపట్టాలని, అలా వేసేవారిని గుర్తించి అపరాధ రుసుం విధించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో మిగతా 3




## గుంటూరు జిల్లా జేఏసీ చైర్మన్‌గా ఘంటసాల శ్రీనివాసరావు ఎన్నిక

**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని ఏపీ ఎన్జీజిఓ సంఘ కార్యాలయంలో నేడు జేఏసీ భాగస్వామ్య సంఘాలన్నీ కలిసి గుంటూరు జిల్లా ఏపీ జేఏసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాలోని వివిధ ఉద్యోగ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో సంఘ ఐక్యత, ఉద్యోగుల హక్కుల 3లో

## పశు ఔషధి విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పశు ఔషధి విక్రయ కేంద్రాలను నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పశు వైద్య శాఖ అధికారి మండల వైద్య అధికారుల తో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పశు సంవర్ధక శాఖకు చెందిన మండల పశు వైద్యాధి కారులకు నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలని 03 పేజీలో

## పరిశోధనలపై దృష్టి సారించాలి

- ఇస్రోలోని ఎన్ఏఆర్ఎల్ సైంటిస్ట్ కేఎంవీ ప్రసాద్
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా నేషనల్ సైన్స్ డే

**గుంటూరు మేజర్ న్యూస్:** దేశ అభివృద్ధికి విజ్ఞానం ప్రధాన ఆధారమని, విద్యార్థులు సాంకేతికతను సృజనాత్మకంగా వినియోగిస్తూ పరిశోధనలపై దృష్టి సారించాలని ఇస్రోలోని నేషనల్ అట్మాస్ఫిరిక్ రీసెర్చ్ ల్యాబొరేటరీ (ఎన్ఏఆర్ఎల్) సైంటిస్ట్ కేఎంవీ ప్రసాద్ సూచించారు. మిగతా 3

## విభిన్న ప్రతిభావంతుల సమస్యలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించండి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** విభిన్న ప్రతిభావంతుల సమస్యలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి తక్షణమే పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా విభిన్న ప్రతిభావంతుల స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహించారు. అర్జీలు అందించడానికి వచ్చిన విభిన్న ప్రతిభవంతుల వద్దకే జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. కదలలేని స్థితిలో ఆటో లో తీసుకువచ్చిన మంగళగిరికి చెందిన విభిన్న ప్రతిభావంతులు సీంధు సాయి ఆటో వద్దకు వెళ్ళి అర్జీ స్వీకరించి 3లో

# ఆర్వీఆర్‌లో సైన్స్ డే వేడుకలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగర శివారు చౌడవరం ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు శనివారం నిర్వహించారు. విద్యార్థులు సి.వి. రామన్ స్ఫూర్తితో నూతన ఆవిష్కరణల దిశగా ఆలోచనలు చేయాలని ప్రముఖ సాంకేతిక నిపుణులు ఏ.ఐ బయోటెక్నాలజీ ఫౌండర్ డా. రామారావు కన్నెగంటి పేర్కొన్నారు. నేషనల్ సైన్స్ డే ని సందర్భంగా కళాశాలలో జరిగిన సైన్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతరత్న సి.వి.రామన్ చిత్రపటానికి కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డా. రామారావు కన్నెగంటి మాట్లాడుతూ డిజిటల్ యుగంలో శాస్త్ర విజ్ఞానం దేశ అభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తోందన్నారు. కృత్రిమ మేధస్సు (ఎ ×), డేటా సైన్స్, రోబోటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతికతలు విద్య, వైద్యం, పరిశ్రమలు, పరిపాలన రంగాల్లో విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్నాయని, విద్యార్థులు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సమాజానికి ఉపయోగపడే వినూత్న ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే సర్ సి.వి. రామన్ చేసిన పరిశోధనలు మరియు రామన్ ప్రభావం ప్రాముఖ్యతను వివరించారు. భారతీయ శాస్త్ర విజ్ఞాన ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసి నోబెల్ బహుమతి అందుకున్న తొలి భారతీయ శాస్త్రవేత్తగా సర్ సి.వి. రామన్ చరిత్ర సృష్టించారని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే యువత విజ్ఞాన శాస్త్ర రంగంలో ముందంజ వేయాల్సిన అవసరం ఉందని, శాస్త్ర సాంకేతిక అభివృద్ధి ద్వారానే సమాజ ప్రగతి సాధ్యమవుతుందని కళాశాల సెక్రటరీ&కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్&డి డైరెక్టర్ డా.కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ &అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి.శ్రీనివాసరావు, కళాశాల డేటా సైన్స్ విభాగాధిపతి డా. ఎం.వి.పి. చంద్రశేఖర్ రావు, కళాశాల ఇంక్యూబేషన్ మేనేజర్ డా.కె. శోభా, ఐ.టి రంగ నిపుణులు వెంకట్రామయ్య కురేలా, లక్ష్మీనారాయణ కురేలా, వెంకట్ తోటకూర, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు బాల్యం నుండి సైన్స్ పట్ల పెంచుకోవాలి

**గుంటూరు మేజర్ న్యూస్ :** విద్యార్థులు బాల్యము నుండి సైన్స్ పట్ల అవగాహన కలిగి మూఢనమ్మకాలను పారద్రోయాలని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి పద్మజ అన్నారు శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని గుంటూరు చౌత్ర సెంటర్లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ ని ప్రారంభించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండి బాల శాస్త్రవేత్తలుగా ఎదిగి ఉత్తమ సైంటిస్టులుగా పేరు ప్రఖ్యాతలు గడించాలని సైన్స్ పట్ల పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా విజ్ఞాన శాస్త్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నాయని అందువల్ల విద్యార్థు లు సమాజంలో జరుగుతున్నమూఢనమ్మకాలకు దూరంగా ఉండే విధంగా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అన్నారు పాఠశాలలో చక్కగా సైన్సు ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసిన ఉపాధ్యాయులను, సిబ్బందిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి,ఉష, సౌజన్య, రాధా, శివ రత్న శ్రీ, భాస్కరరావు, సునీత, రాబియా బస్రి తదితరులు పాల్గొన్నారు

## దాచేపల్లిలో ప్రపంచ టైలర్స్ ఘనంగా దినోత్సవ వేడుకలు



విలియం హోవే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కౌన్సిలర్, టైలర్స్

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లో ప్రపంచ టైలర్స్ దినోత్సవం నిర్వహించారు.పట్టణం లోని విజయభాస్కర కళ్యాణ మండపంలో శనివారం జరిగిన కార్య క్రమంలో టైలర్స్ దినో త్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షరీఫ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రపంచ మొదటి టైలర్ విలియం హోవే చిత్ర పటానికి టైలర్స్ తో కలిసి షరీఫ్ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రస్తుత రోజుల్లో టైలర్స్ స్థితిగతులను గురించి చర్చించారు.చాలా వేగంగా రేడీమేడ్ మార్కెట్ టైలర్ల జీవనాన్ని దెబ్బతీసిందని, దీంతో చాలామంది టైలర్లు టైలర్ వృత్తి ని వదిలేయాల్సి వచ్చిందని షరీఫ్ గుర్తుచేశారు.ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షరీఫ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో అసోసియేషన్ నాయకులు శిలార్,కోబాల్ సుభాని,మద్దికుంట రామకృష్ణ, బొజ్జ కోటేశ్వరరావు,కార్మిక నాయకులు గద్దల వేదమణి తదితరులు పాల్గొన్నారు.

## టి.జె.పి.యస్‌లో నేషనల్ సైన్స్ డే వేడుకలు

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు నగరం టిజేపిఎస్ కళాశాలలో నేషనల్ సైన్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆచార్య యన్.జి. రంగా అగ్రికల్చర్ యూనివర్సిటి డీన్ ఆఫ్ అంగ్రికల్చర్ ఇంజనీరింగ్ ఎండ్ టెక్నాలజీ డావ ఏ మణి ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సంధర్భంగా "వికసిత 'భారత్ " నిర్మాణంలో' మహిళా శాస్త్రవేత్తల పాత్ర కీలకమైనదని,అంతరిక్షం నుండి వ్యాక్సిన్ల తయారీ వరకు రితూ కరిథల్టెస్సి థామస్ వంటి మహిళలు తమ అసాధారణ ప్రతిభతో దేశాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెడుతున్నారని చెప్పారు. విజ్ఞాన శాస్త్రంలో మహిళల భాగస్వామ్యం ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది అని తెలిపారు . ఈ కార్య క్రమంలో పి.జి ప్రిన్సిపల్ డా॥ యస్ అనితా దేవి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి. హెచ్ కామేశ్వర శాస్త్రి సైన్స్ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఇంటెల్ హై స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పేరేచర్ల ఇంటెల్ హై స్కూల్ లో శనివారం విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన ఘనంగా నిర్వహించబడింది. విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత మరియు ఆవిష్కరణా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ డా. కొనూరి జయకుమార్ తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన శాస్త్రీయ నమూనాలను పరిశీలించి ప్రశంసించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్న అవకాశాలను వివరిస్తూ, చిన్నప్పటి నుంచే పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కొనూరి రాణి జయకుమార్ మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంతో పాటు, వారి ప్రతిభను వెలికితీసేందుకు సహాయపడతాయని పేర్కొన్నారు.విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగ శక్తి వనరులు, రోబోటిక్స్, అంతరిక్ష విజ్ఞానం, స్మార్ట్ సిటీ నమూనాలు, ఆరోగ్య అవగాహన వంటి అనేక అంశాలపై అద్భుతమైన ప్రాజెక్టులను ప్రదర్శించారు. తల్లిదండ్రులు మరియు సందర్శకులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థుల ప్రతిభను అభినందించారు.

# క్రిస్టియన్‌పాలెంలో పోలీసుల కార్డన్ సెర్చ్





31 బైకులు, మారణాయుధాలు స్వాధీనం

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని క్రిస్టియన్‌పాలెంలో శనివారం పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు డీఎస్పీ ఎం. హనుమంతరావు ఆధ్వర్యంలో పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఉదయం నుంచే భారీగా మోహరించిన పోలీస్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రౌడీషీటర్లు, పాత కేసుల నిందితులపై ప్రత్యేక నిఘా పెట్టి అనుమానా స్పద వ్యక్తుల వివరాలు సేకరిం చారు. తనిఖీల్లో పత్రాలు లేని 31 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. రెండు మారణాయుధాలు, రెండు ఆటోలు కత్తులు, గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నామని డీస్పీ హనుమంతరావు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ కార్డన్ సెర్చ్ చేపట్టినట్లు డీస్పీ తెలిపారు. వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నరసరావు పేట సబ్ డివిజన్ ఇంచార్జ్ డీస్పీ ఎం. హనుమంతరావు తో పాటు నరసరావు పేట ఒకటవ పట్టణ సీఐ ఫిరోజ్, వినుకొండ సర్కిల్ సీఐ బ్రహ్మయ్య , వినుకొండ టౌన్ సిఐ బి.ప్రభాకర్, చిలకలూరిపేట టౌన్ సీఐ బి .ప్రభాకర్, ఎస్ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## స్వర్ణకారులకు షాపులు కేటాయించండి

**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్యాలయం వెనుక నిర్మాణ మధ్యలో ఆగిపోయిన భవనాన్ని త్వరగా పూర్తి చేసి తమకు అప్పగించాలని తెనాలి పట్టణ పరిధిలోని వెండి, బంగారు కార్మికులు మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధికను కౌన్సిల్ హాల్‌లో కలిసి వినతిపత్రం ఇచ్చారు. పదేళ్ల క్రితం స్వర్ణకారుల కోసం షాపులు నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఆ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. అడ్డంకులు తొలగించి పూర్తిచేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పసుపులేటి త్రిమూర్తి, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, తాడిబోయిన బ్రహ్మేశ్వరరావు, బోయపాటి అరుణ, కొర్రపాటి లక్ష్మి, దాసరి వసంతరావు, దివి అనిత, అన్నం పిన్నారావు, తోక శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# నేల ఆరోగ్యం... సాగుకు సౌభాగ్యం

మొదటి పేజీ తరువాయి

రసాయనిక ఎరువులతో విషతుల్యమైన భూమి తల్లికి భూసార ఫలితాలతో ఎరువుల వాడకం పై నియంత్రణ పెరుగుతుంది. తద్వారా పెట్టుబడులు తగ్గి, దిగుమతులకు పెరిగితే లాభసాటి వ్యవసాయం సాధ్యమవుతుంది. వ్యవసాయ ప్రగతికి సాంకేతిక సహకారం అందించేందుకు కూటమి ప్రభుత్వం భూసార పరీక్షలను విస్తృతం చేసింది.



### మట్టి నమూనాలు సేకరణ

వ్యవసాయ శాఖ భూసార పరీక్షలు చేయించేందుకు మట్టి నమూనాల సేకరణ ప్రారంభించింది. భూసార పరీక్షల కోసం 'సాయిల్ హెల్త్ కార్డు పోర్టల్' పేరిట యాప్‌ను రూపొందించింది. జీపీఎస్ ఆధారంగా మట్టి నమూనాలు సేకరించిన చిత్రాలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఫలితాలకు సంబంధించిన సమాచారం రైతుల సెల్‌ఫోన్‌కి ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయడంతోపాటు సాయిల్ హెల్త్ కార్డును అందజేస్తారు. ప్రస్తుతం ఫిబ్రవరి నెల ఒకటో తేదీ నుంచి వ్యవసాయశాఖ అధికారులు రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతుల పంట పొలాల నుంచి మట్టి నమూనాల సేకరణ చేపడుతున్నారు.

### భూసార పరీక్ష ఫలితాలు..

మట్టి నమూనాలను సేకరించిన తరువాత ప్రభుత్వం ప్రధానంగా ఆరు రకాల ప్రధాన ఫలితాలను రైతులకు అందజేస్తుంది. భూమి(మట్టి)లోని ఉదజని సూచిక(పీహెచ్), లవణ సాంద్రత(ఈసీ), సేంద్రీయ కర్బనం(ఓసీ శాతం), నత్రజని లభ్యత(కేజీ/హెక్టారు), భాస్వరం లభ్యత(కేజీ/హెక్టార్), పోటాషియం లభ్యత(కేజీ/హెక్టారు) ఫలితాలను రైతులకు తెలియజేస్తారు .

### పల్నాడులో 21,260 ఎకరాల్లో భూసార పరీక్షలు

పల్నాడులో మొత్తం భూమి విస్తీర్ణం 7,30,123 హెక్టార్లు కాగా,సాగు విస్తీర్ణం 2,44,554 హెక్టార్లు గా ఉంది.గతేడాది భూసార పరీక్షలకు 23,427 ఎకరాలలో సేకరించారు. ఈ ఏడాదిలో అత్యధికంగా దాచేపల్లి మండలంలో మట్టి నమూనాలు సేకకరించగా, రెంటచింతలలో ప్రస్తుతానికి తక్కువగా నమూనాల్ని సేకరించారు. మార్చి నెల వరకు మట్టి నమూనాలు సేకరించడం జరుగుతుంది.ఈ ఏడాది 21,260 ఎకరాల్లో భూసార పరీక్షల లక్ష్యంగా మట్టి నమూనాల సేకరిస్తున్నామని పల్నాడు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం జగ్గారావు మేజర్ న్యూస్ తో తెలిపారు.

## రోడ్లమీద, డ్రైన్లలో వ్యర్థాలు వేస్తే

# అపరాధ రుసుం

మొదటి పేజీ తరువాయి

ప్రజారోగ్య విభాగ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మైక్రో ప్యాకెట్స్ వారీగా నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాలని, తడిపొడిగా ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్గించాలని, గత ఏడాది గుంటూరు నగరానికి దక్కిన స్వచ్ఛ లీగ్ సిటి కేటగిరిని నిలబెట్టుకొని, అందరీ భాగస్వామ్యం, కృషితో స్వచ్ఛ సర్వేక్షణ్ లో గుంటూరుని అగ్రభాగంలో నిలబెట్టుకోవాలన్నారు. ప్రతి డివిజన్ లో నూరు శాతం చెత్త సేకరణ జరిగితే వ్యర్థాలు రోడ్ల మీద ఉండవన్నారు. కార్మికుల హాజరులో మెరుగుదల ఉండాలని, మధ్యాహ్నం సమయంలో హాజరు తక్కువగా ఉండడం గమనించామని, సిఎంఓహెచ్ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్యాంగ్ వర్క్ పట్ల ఇన్స్పెక్టర్లు దృష్టి సారించాలన్నారు. పుష్ కాట్స్ మరమత్తులను ఎస్ఎస్ లు ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని, వినియోగంలో ఉండేలా చూడాలన్నారు. చెట్ల కొమ్మల సమస్యల పరిష్కారానికి ట్రీ బ్రాంచ్స్ షడ్డర్ కొనుగోలుకి టెండర్స్ పిలవాలని ఈఈని ఆదేశించారు. నగరంలో ఇప్పటి వరకు ఉన్న 26 క్లస్టర్ కంపోస్ట్ యూనిట్లను పూర్తిగా వినియోగంలోకి తీసుకురావడంతో పాటు, ప్రతి డివిజన్ కి ఒక యూనిట్ ఏర్పాటు చేసి, ఇంచార్జి నియామకంకు చర్యలు తీసుకోవాలన్నారు. హోం కంపోస్ట్ తయారీని ప్రోత్సహించాలని, ఆర్ఆర్ఆర్, ఎంఆర్ఎఫ్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. భవన నిర్మాణ వ్యర్థాల తొలగింపుపి స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు. మేజర్ డ్రైన్లలో ఉండే ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడికక్కడ తొలగించడానికి వీలుగా గ్రిల్స్ ఏర్పాటు చేయడానికి గుర్తించాలన్నారు.ఈ సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ వెంకటేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, ఈఈ విష్ణు, శానిటరీ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా జేఏసీ చైర్మన్‌గా

# ఘంటసాల శ్రీనివాసరావు ఎన్నిక

మొదటి పేజీ తరువాయి

పరిరక్షణ, భవిష్యత్ కార్యాచరణపై చర్చించిన అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుంటూరు జిల్లా జేఏసీ చైర్మన్‌గా ఘంటసాల శ్రీనివాసరావు (ఏపీ ఎన్జీజివో గుంటూరు జిల్లా అధ్యక్షులు) ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, జేఏసీ సెక్రెటరీ జనరల్‌గా మహమ్మద్ ఖలీద్ (ఏపిటిఎఫ్-257 జిల్లా అధ్యక్షులు) ఎంపికయ్యారు.ఈ సమావేశంలో కో చైర్మన్ లు గా ఎం.శ్రీనివాసరెడ్డి( ఆర్టీసీ సంఘం ), షేక్ బాజీ ( ఎస్ టి యు టీచర్స్ సంఘం ), ఎస్వీ రమణారావు ( కమర్షియల్ టాక్స్ సంఘం ) వైస్ చైర్మన్ లుగా ఎం.కళాధర్ ( యుటిఎఫ్ ) కే.నరసింహారావు( ఇరిగేషన్ సంఘం ) యశోదర దేవి ( ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్) కే పిచ్చయ్య ( పెన్షనర్స్ సంఘం ), జె.పూర్ణచంద్రారెడ్డి ( ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ సంఘం ), జాయింట్ సెక్రెటరీలుగా టీ.మహేష్ (స్వర్ణ వార్డ్ స్వర్ణ గ్రామ ఎంప్లాయ్ అసోసియేషన్), ఎం వెంకయ్య ( ఆర్ అండ్ బి సంఘం ), పి సుజాత ( ఏపీ ట్రెజరీ అసోసియేషన్ ), కే రాంబాబు ( వెటర్నరీ సంఘం ), సిహెచ్ కళ్యాణ్ కుమార్ ( కమర్షియల్ టాక్స్ సంఘం ), వై పద్మజ ( నర్సింగ్ అసోసియేషన్), జి. సుకుమార్ ( సిపిఎస్ ఎంప్లాయిస్ సంఘం ), కే సాంబశివరావు ( పంచాయితీ సెక్రటరీ సంఘం ), ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏ.శ్యాంసుందర్ శ్రీనివాస్ ( ఏపీ ఎన్జీజీవో జిల్లా కార్యదర్శి ), ట్రెజరర్ గా ఎల్.శ్రీధర్ రెడ్డి( ఏపీ ఎన్జీ జిఓ సంఘం )ఈసీ మెంబర్లుగా జి వేళాంగిణి రాజు( ఏపీటీఎఫ్ 1938 ), డి.శ్రీనివాసరెడ్డి ( పిఆర్టియు సంఘం ), టీవీ మోహన్ రాజు ( రెసిడెన్షియల్ టీచర్స్ సంఘం), సిహెచ్.అంజనీ దేవి ( పే అండ్ అకౌంట్స్ ), వై సి హెచ్ కోటేశ్వరరావు ( స్టాటిటిక్స్ సంఘం ), ఎం శ్రీనివాసరావు ( అగ్రికల్చరల్ మినిస్ట్రీయల్ సంఘం), జె.వెంకటేశ్వరరావు( గ్రంథాలయాల శాఖ ), ఎం కోటయ్య( ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ), ఎం శ్రీనివాసరావు ( డి ఈ ఓ ఆఫీస్ ), పి కోటేశ్వరరావు( క్లాస్ ఫోర్ అసోసియేషన్) నుండిఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూతనంగా ఎన్నికైన జేఏసీ చైర్మన్ ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, సంక్షేమ పరిరక్షణ కోసం జిల్లా స్థాయిలో అన్ని భాగస్వామ్య ఉద్యోగ సంఘాల నుండి 30 మంది కార్యవర్గ సభ్యులతో సమన్వయంతో కూడిన బలమైన జేఏసీ ఏర్పడినదని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపిటిఎఫ్-257 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవలింగారావు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా స్థాయిలో అన్ని ఉద్యోగ సంఘాలు ఐక్యంగా ముందుకు సాగి ఉద్యోగుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కార దిశగా సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. సమావేశంలో పాల్గొన్న పలు సంఘాల నాయకులు నూతనంగా ఎన్నికైన కమిటీకి అభినందనలు తెలియజేసి, సంఘబలం పెంపొందించడానికి పూర్తి మద్దతు ప్రకటించారు.

## విభిన్న ప్రతిభావంతుల సమస్యలకు

# అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించండి

మొదటి పేజీ తరువాయి

పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

**సత్వరమే సమస్యల పరిష్కార దిశగా చర్యలు...**

విభిన్న ప్రతిభావంతులు అందించిన పలు అర్జీలను సత్వరమే పరిష్కారం దిశగా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. అంకిరెడ్డిపాలెం కి చెందిన డి నాగమల్లి రాజు హియరింగ్ ఎయిడ్ కిట్ కోసం అర్జీ అందించగా, విభిన్న ప్రతిభావంతులు కార్యాలయం నుంచి హియరింగ్ ఎయిడ్ కిట్ ను తీసుకువచ్చి వెంటనే అందించారు. అదేవిధంగా పలువురు ఉపాధి కోసం, ఇంటి స్థలాలు కోసం, వికలాంగుల పూర్తి స్థాయి పింఛను కోసం అందించిన అర్జీలను సంబంధిత అధికారులకు అందించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. విభిన్న ప్రతిభావంతుల స్పెషల్ గ్రీవెన్స్ లో వివిధ సమస్యల పరిష్కారం కోసం 46 అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా విభిన్న ప్రతిభావంతుల సహాయం సంచాలకులు వెంకటరవణప్ప , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పరిశోధనలపై దృష్టి సారించాలి

మొదటి పేజీ తరువాయి



ఇస్రో లోని ఎన్ఏఆర్ఎల్ సైంటిస్ట్ కేఎంవీ ప్రసాద్ చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని “ ఉమెన్ ఇన్ సైన్స్ : కాటలైజింగ్ వికసిత్ భారత్ ” అనే ఇతివృత్తంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇస్రో లోని ఎన్ఏఆర్ఎల్ సైంటిస్ట్ కేఎంవీ ప్రసాద్ “ ఇంజినీరింగ్ నెక్స్ట్ జెనరేషన్ అట్మాస్మిరిక్ అండ్ వెదర్ రేడార్ సిస్టమ్స్” అనే అంశంపై ప్రత్యేక ప్రసంగాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు శాస్త్రరంగంలో ముందంజలో నిలవాలని పిలుపునిచ్చారు. “ఉమెన్ ఇన్ సైన్స్: కాటలైజింగ్ వికసిత్ భారత్” అనే ఇతివృత్తానికి అనుగుణంగా యువతులు పరిశోధన, ఆవిష్కరణల వైపు మరింతగా ముందుకు రావాలని సూచించారు. పాఠ్యపుస్తకాల జ్ఞానంతో పాటు ప్రయోగాలు, ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు, పరిశోధనా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా అనుభవాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఓటములకు భయపడకుండా సవాళ్లను స్వీకరించే ధైర్యం విద్యార్థుల్లో ఉండాలని ఆయన ప్రేరణాత్మకంగా పేర్కొన్నారు. అనంతరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, బహుమతులు, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశు ఔషధి విక్రయ కేంద్రాలను

# ఏర్పాటు చేయాలి

మొదటి పేజీ తరువాయి



జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పశు ఔషధి విక్రయ కేంద్రాలను నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయల న్నారు. సత్తెనపల్లి, నరస రావుపేట పిడుగురాళ్ల, చిలకలూరి పేట, వినుకొండ మొదలగు ప్రాంతాలలో పశు వైద్య కేంద్రాలను పరిశీలించి, పశు ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పశు వైద్య కేంద్రాలకు మంజూరైన టాయిలెట్లను త్వరత గతిన పూర్తి చేయాలన్నారు. మూడు నుంచి నాలుగు నెలలు నిండిన గొర్రెలు, మేకలకు పి.పి.ఆర్ వ్యాక్సి నేషన్ పూర్తి చేయాలన్నారు. సంచార పశు అంబులెన్స్ క్లినిక్ ( టోల్ ఫ్రీ నెంబరు 1962) సేవలు పాడి రైతులు, పశుపోషకులకు అందించాలన్నారు.

# స్థాయి మరిచి మాట్లాడితే సహించేది లేదు

- తెదేపా నాయకుల వ్యాఖ్యలకు వైసీపీ కౌంటర్.
- కుటుంబ గొడవను రాజకీయాలకు ముడిపెట్టొద్దు.

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** స్థాయి మరిచి మాట్లాడితే సహించేది లేదని తెలుగు దేశం నాయకులకు వైసీపీ నాయకులు హితవు పలికారు.నాలుగు రోజుల క్రితం పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం లోని గురజాల మండలం దైద గ్రామం వద్ద కూటమి నాయకుడు బత్తుల ఏడుకొండలు పై దాడి జరిగిన నేపథ్యంలో రెండు రోజుల క్రితం దాచేపల్లి మండల తెలుగుదేశం నాయకులు దాడిని ఖండిస్తూ గురజాల మాజీ ఎమ్మెల్యే, వైసిపి సమన్వయకర్త కాసు మహేష్ రెడ్డి పై వ్యక్తి గత విమర్శలు చేసిన తెలుగు నాయకుల అనుచిత వ్యాఖ్యలపై వైసీపీ నాయకులు తీవ్రంగా స్పందించారు.ఈ మేరకు శనివారం దాచేపల్లి పట్టణం లోని నారాయణపురం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో వైసిపి కి మద్దతు పలికారనే ఓకే ఒక్క కారణం తో తేలుకుట్ల గ్రామానికి చెందిన బిసి నాయకులు చల్లా నాగరాజు పై అమానుషంగా దాడి చేసి రెండు కాళ్లు విరగ్గొట్టారని, ఇప్పటికీ కూడా నాగరాజు కోలుకోలేని, రెండు కాళ్లు తీసివేసే పరిస్థితి వచ్చిందన్నారు.ఆ రోజు ఆయనపై దాడి చేసిన వారిపై నాగరాజు కుటుంబ సభ్యులు ప్రతిదాడికి పాల్పడి ఉండొచ్చని,ఆ దాడిని రాజకీయాలకు ముడిపెట్టి మా నాయకుడు కాసు మహేష్ రెడ్డి పై మండల టిడిపి నాయకులు స్థాయి మరిచి వ్యక్తి గత విమర్శలు చేస్తే సహించేది లేదని, మేము ఇంతకంటే ఎక్కువ మాట్లాడతామని వైసిపి నాయకులు హెచ్చరించారు.పల్నాడు లో సుమారు 80 ఏళ్ళుగా కాసు కుటుంబం రాజకీయాల్లో ఉందని, కాసు కుటుంబం లో మా నాయకుడు మూడో తరం నాయకుడిని ఇంతవరకు వీరిపై ఒక్క కేసు లేదని ఇది మా నాయకుడి నిబద్ధత అని వైసీపీ నాయకులు గుర్తు చేశారు.ఎవరిదీ ఫ్యాక్షన్ మనస్తత్వమో,ఎవరీ హయాంలో ఎక్కువ దాడులు జరిగాయో మీ గుండెల మీద చేయి వేసుకుని చెప్పాలన్నారు.2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి గురజాల నియోజకవర్గం లో ఒక రాజకీయ కారణాలతో పిన్నెల్లి గ్రామంలో సాల్మన్



విలేకరుల సమావేశంలో పాల్గొన్న వైసిపి నాయకులు.

హత్య తో పాటు సుమారు 20 మంది పై అకారణంగా దాడులు చేసి తీవ్రంగా గాయపరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసుల్ని అడ్డం పెట్టుకొని తంగెడ, పిన్నెల్లి గ్రామాలకు చెందిన ఉప్పుతోళ్ళ హరికృష్ణ,షైదా ను తీవ్రంగా కొట్టించారని,ఎవరి హయాంలో అరాచకాలు జరుగుతున్నాయో ప్రజలు గమనిస్తున్నారని వైసీపీ నాయకులు పేర్కొన్నారు.నియోజకవర్గం లోని జూలకల్లు గ్రామం లో 2024 నుండి ఇప్పటివరకు 10 మంది వైసీపీ నాయకులపై దాడులు చేసి తీవ్రంగా గాయపరిచి కాళ్లు,చేతులు విరగ్గొట్టారని జరిగిన సంఘటనలను బట్టి ఎవరు ఫ్యాక్షన్ నాయకులో,ఎవరు గుండాలో తెలుస్తుందన్నారు.మరోసారి మా నాయకుడు కాసు మహేష్ రెడ్డి పై అవాకులు, చవాకులు మాట్లాడితే తగు రీతిలో బుద్ధి చెబుతామని వైసీపీ నాయకులు హితవు పలికారు.విలేకరుల సమావేశం లో నగర పంచాయతీ ఛైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, మాజీ ఛైర్మన్ మునగా రమాదేవి పున్నారావు, వైస్ చైర్మన్ కొమరాబత్తిన అన్నపూర్ణ విజయ్,మండల పార్టీ అధ్యక్షులు కోట కృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు షేక్ జాకీర్ హుస్సేన్, రాష్ట్ర బిసి విభాగం కార్యదర్శి జంగాల సింగరయ్య యాదవ్, బిసి విభాగం నాయకులు తమ్మిశెట్టి రామకృష్ణ, బత్తుల బయ్యన్న,ఉప్పుతోళ్ళ యల్లయ్య, నాయకులు షేక్ సత్తార్, పరిమి బాబు, ముడి విక్టర్ , తిరుపతి రెడ్డి, కోలా జంపాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిత్యజీవితంతో సైన్స్ ఎంతో ముడిపడి ఉంది

## ఆరోగ్య చర్మవ్యాధుల హాస్పిటల్ వైద్యులు డా. కె రాజరాజేశ్వరి




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** నిత్యజీవితంతో సైన్స్ ఎంతో ముడిపడి ఉందని, సాంకేతిక రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు సైన్స్ ద్వారానే సాధ్యమవుతున్నాయని పట్టణానికి చెందిన ఆరోగ్య చర్మవ్యాధుల హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కె రాజరాజేశ్వరి అన్నారు. శనివారం ముప్పాళ్ల మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నందు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా 5 నుండి 10 విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, సర్టిఫికెట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కె రాజరాజేశ్వరి మాట్లాడు తూ ప్రతి విద్యార్థిని భిన్నంగా వినూత్నంగా ఆలోచిస్తూ విద్యార్థినులు ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలన్నారు.శాస్త్రీయ దృక్పథాన్ని ప్రశ్నించే తత్వాన్ని పెంచడం మరియు




సైన్స్ టెక్నాలజీ ప్రాముఖ్యతను తెలుసుకోవాలని వివరించారు. ప్రిన్సిపల్ లక్ష్మి సునీత మాట్లాడుతూ హెల్ప్ ఫౌండేషన్ మా పాఠశాలలో వినూత్నంగా విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాలు చేపట్టడం చాలా అభినందనీయమని తెలిపారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ప్రతిభా పరీక్షలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమానికి ముందుగా విద్యార్థులు వ్యర్థ వస్తువులతో తయారుచేసిన కొన్ని సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించగా వాటిని తిలకించి ఏ విధంగా ఇది పనిచేస్తుందని డాక్టర్ రాజరాజేశ్వరి విద్యార్థులను ప్రశ్నించడం జరిగింది. అనంతరం జ్యోతి ప్రజ్వలన, సివి రామన్ చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. విద్యార్థులు ప్లాస్టిక్ పై అవగాహన , సమతుల ఆహారం తీసుకోవాలి, పంచ భూతాలను కాపాడుకోవాలి అనే కొన్ని స్కిట్లను, చిన్న చిన్న నృత్య ప్రదర్శనలు చేయడం సైన్స్ బోధించే ఉపాధ్యాయులు లావణ్య శారద లను సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రావణి, వినోద్,హాస్పిటల్ డైరెక్టర్ శ్రీనివాసరావు ,పాఠశాల ఉపాధ్యాయులు రత్న ప్రభ, రాజారెడ్డి, పి ఈ టి అనూష ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చల్లగుండ్ల గార్డెన్స్ లో నియోజకవర్గస్థాయి అధికారుల సమీక్ష సమావేశం

**గురజాల మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, గురజాల టౌన్ లోని చల్లగుండ్ల గార్డెన్స్ నందు గురజాల నియోజకవర్గ స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో గురజాల నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాల పనితీరుపై చర్చించడం జరిగింది. స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి యరపతినేని ప్రస్తుత నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి పురోగతిని సమీక్షించడం జరిగింది. రాబోయే రోజుల్లో గురజాల నియోజకవర్గంలో చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివిధ శాఖల అధికారులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మురళీకృష్ణ డి.ఎల్.డి.వో గబ్రూనాయక్ ఏపీసీపీడీసీల్ ఈఈ సింగయ్య పంచాయతీరాజ్ డిఈ కోటేశ్వరావు హౌసింగ్ ఈఈ బాలాజీ నాయక్ అగ్రికల్చర్ ఏడి శ్రీకృష్ణదేవరాయలు , ఆర్డబ్ల్యూఎస్ డీఈ వెంకటేశ్వర్లు మరియు గురజాల నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అన్నీ విభాగాలకు చెందిన సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.



## నూతనంగా మంజూరు అయిన స్పౌజ్ (విడో) పెన్షన్ల పంపిణీ



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శనివారం పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆదేశాలు మేరకు పెదకాకాని మండలంలోని పెదకాకాని, తక్కెళ్ళపాడు, ఉప్పలపాడు, కొప్పురావూరు, వెనిగండ్ల గ్రామాలలోని లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన 14 స్పౌజ్ (విడో) పెన్షన్లను పెదకాకాని మండలం ఎంపీపీ దొడ్డక శిరీష పెదకాకాని మండలం తెలుగుదేశం - జనసేన - బీజేపీ పార్టీల నాయకులు. కలిసి పంపిణీ చేశారు .

## జిల్లాలో పరిశ్రమల స్థాపన ను వేగవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**2025 భాగస్వామ్య సదస్సు నందు ఎం ఒ యు చేసుకొని పల్నాడు జిల్లాలో తమపరిశ్రమలను ప్రారంభించేందుకు ముందుకొచ్చిన కృష్ణ ఆగ్రో ఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్, మైహోం సిమెం ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ దాచేపల్లి మరియు ఇందన ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి భారీ మరియు మెగా ప్రాజెక్టుల స్థాపనను వేగవంతం చేసేందుకు వారికున్న సమస్యల పరిష్కారానికి జిల్లా పరిశ్రమల శాఖ, ఎపి ఐ ఐసి, రెవెన్యూ మరియు సంబంధిత అధికారుల తో శనివారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సమావేశం నిర్వహింరు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబంధిత జిల్లా అధికారులకు వారి సమస్యలు వేగవం తంగా పరిష్కరించాలని తగు ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలోని ప్రతినియోజక వర్గంలో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఇ పార్కుల అభివృద్ధి పనులు మరియు భూసేకరణ చేయవలసి వున్న నియోజకవర్గాలలో భూమి ఎంపిక తదితర విషయాలపై ఎపిఐఐసి మరియు రెవెన్యూ అధికారులతో చర్చించడం జరిగింది.

## రామన్ సేవలు ఎప్పటికీ మరువలేనివి

### - ఎం ఈ ఓ ఖుద్దూస్



**గుంటూరు మేజర్ న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ ఆదర్శ ప్రాథమిక పాఠశాల నందు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ఎం ఈ ఓ ఖుద్దూస్ ప్రారంభించి పిల్లలు చేసిన ప్రాజెక్టులు పరిశీలించారు. రామన్ సేవలు ఎప్పటికీ మరువలేమని, భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన సబ్జెక్ట్ సైన్స్ అని, సైన్స్ లేకుండా ఏదీ అభివృద్ధి చెందదన్నారు. ఈ విధంగా సైన్స్ ఎగ్జిబిషన్లో విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి రేపుతున్నందుకు ప్రధానోపాధ్యాయులు దరియావలిని అభినందించారు నగరపాలక సంస్థ కె ఎస్ ఆర్ ఎమ్ సి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు సీతారాములు, విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించి శుభాకాంక్షలు తెలియజేశారు.నగరపాలక సంస్థ నందు వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సందర్శించి విద్యార్థులను ఆశీర్వదించి వెళ్లడం జరిగింది.

## 26 వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**మాచర్ల మేజర్ న్యూస్:** మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు శనివారం 26వ వార్డులోని 58వ బూత్ ఇన్చార్జి పల్నాడు జిల్లా టిడిపి పార్లమెంటరీ సెక్రెటరీ షేక్ .జానీ భాష ఆధ్వర్యంలో వార్డులోని పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి ఒకటో తారీకు ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగానే ఫిబ్రవరి 28వ తేదీన పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడవడానికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## 3వ తేదీన వైకుంటపురంలో ఆర్జిత సేవలు రద్దు

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవస్థానం వైకుంటపురంలో మూడో తేదీ నాడు కేతు గ్రస్త సంపూర్ణ చంద్రగ్రహనాన్ని పురస్కరించుకొని ఆలయంలో ఆర్జిత సేవలు రద్దుపరుస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి వి అనుపమ తెలిపారు. స్వామివారికి అర్చనాధి కార్యక్రమాలు, బాలబోగము, మహా నివేదన అనంతరం ఎనిమిది గంటలకు దేవస్థానం తీర్మానం చేయబడుతుందని తెలిపారు. 4వ తేదీ ఉదయం 6 గంటలకు దేవస్థానం తెరచి దేవాలయ ప్రాంగణం యావత్తు శుద్ధి జరిపించి 8 గంటల నుండి భక్తులకు దర్శనము పూజలు యధావిధిగా నిర్వహించబడతాయని తెలిపారు. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని ఆమె కోరారు.

## మాబుకు ఆర్థిక సహాయం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండలంలోని పాటిబండ్ల గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు షేక్ మాబు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సమస్యలు తో ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలుసుకున్న అదికూరపాడు టిడిపి మాజీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్, మండల టిడిపి అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, సీనియర్ నాయకులు మద్దినేని వెంకట సత్యనారాయణ రైతు ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని శనివారం అందించారు. అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు బాబుకి టిడిపి మండల నేతలు ఎల్లవేళలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, ఎస్సీ సెల్ నాయకులు పాటిబండ్ల యెహోను, జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్, గల్లా బాబురావు,బెల్లంకొండ రామగోపాల్ రావు, ఆంద్ర ప్రసాద్, గంగినేని లీలావతి, బాలిరెడ్డి, రత్తయ్య, సుభాని, రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని దేశం పార్టీ నాయకులు. అధికారులు పంపిణీ చేశారు .ముర్తుజా నగర్ కు చెందిన ముస్లిం మైనారిటీ మహిళ షేక్ రేష్మ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ మేరకు నియోజకవర్గం శాసనసభ్యులు రాష్ట్ర హెచ్ఆర్ ఐటి కమ్యూనికేషన్ల శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ సహకారంతో ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా పదివేల రూపాయలు పెన్షన్ ను అధికారులు దేశ పార్టీ నాయకులు అందజేశారు. గత నెలలో షేక్ రేష్మ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూ చనలతో సీఎంఆర్ ఎఫ్ లక్ష రూపాయ.లు వైద్య ఖర్చుల నిమిత్తం అందుకుని మాట్లాడుతూ జీవితానికి భరోసా కల్పించి కుటుంబ జీవనోపాధి నిమిత్తం పెద్దన్న లాగా నిలబడిన మంత్రివర్యులు నారా లోకేష్ కు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జీవితాంతం రుణపడి ఉంటామని హామీ ఇస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ ,వల్లూరు నరసింహారావు, పఠాన్ జున్ను ఖాన్, గ్రామ ఈవో మురళీకృష్ణ ,దేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు కేంద్రం ప్రారంభం



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి జనసేన సాధక్ పృధ్వీ ఆధ్వర్యంలో నెహ్రూ రోడ్ లో పార్టీ సభ్యత్వ నమోదు కేంద్రం శనివారం ప్రారంభించారు. వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఇస్మాయిల్ బెగ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమం లో బింగుమళ్ల పృధ్వీ, చదలవాడ వేణు, పున్నారావు, వంశీ, వీరయ్య, చౌడేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఇ సి లో స్వేచ్ఛ ఫ్రీడమ్ ఫెస్ట్ 2026 నిర్వహణ





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ విద్యాసంస్థ నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీ లో స్వేచ్ఛ ఫ్రీడమ్ ఫెస్ట్ 2026 పీపుల్ సెంట్రిక్ ఏఐ సాంకేతిక మహోత్సవం ఘనంగా నిర్వహించబ డింది. ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించారని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి మాట్లాడుతూ భవిష్యత్తు పూర్తిగా ఏఐ ఆధారిత ప్రపంచంగా రూపుదిద్దుకుంటోంది. మా విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగు ణంగా తీర్చిదిద్దబడేలా ప్రముఖ ఎంఎన్సి నిపుణుల సహకారంతో ఏఐ ఆధారిత ట్రైనింగ్ ప్రోగ్రామ్ లు అమలు చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ ఎంఎన్ సి సంస్థల రిసోర్స్ పర్సన్లు హాజరై విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. ఆధునిక ఏఐ టూల్స్, ప్రాంప్ట్ ఇంజినీరింగ్, ఏఐ అప్లికేషన్ డెవలప్మెంట్, డేటా ఆధారిత పరిష్కారా లపై ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించారు. అదేవిధంగా, ఇంటెల్ వంటి బహుళ జాతి సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని, ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తు న్నాము. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుని ఏఐ ఆధారిత ప్రత్యేక కోర్సులు మరియు సర్టిఫికేషన్ ప్రోగ్రామ్లు ప్రారంభిం చనున్నాము. రాష్ట్రంలోనే ప్రముఖ ఏఐ ఎనబ్లెడ్ క్యాంపస్ గా నిలవడం మా లక్ష్యం అని పేర్కొన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ విభాగాధిపతి డా. లక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు నేరుగా పరిశ్రమ నిపుణులతో పరస్పర చర్చలు జరిపే అమూల్యమైన అవకాశాన్ని పొందారని తెలిపారు.ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు , సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు కార్యక్రమానికి హాజరైన విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం తృతీయ వార్షికోత్సవ వేడుకలు



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని రైలుపేట మార్కెట్ యార్డ్ సమీపంలో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం తృతీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి .వార్షికోత్సవ వేడుకలు ఈనెల 24 నుండి ప్రారంభం కాగా వార్షికోత్సవంలో స్వామివారికి ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు .అర్చకులు శ్రీ భాష్యం నరసింహ సాకేత్ వేదాంత రామచంద్ర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలి రోజున స్వామివారికి ఉదయం సుప్రభాత సేవ, నవనీత హారతి, నిత్య ఆరాధన ,గోపూజ, విశ్వక్షణ ఆరాధన ,పుణ్యహవాచనం ఉత్సవాలు, పెండ్లి కుమారుని చేయుట తదితర కార్యక్రమాలు నిర్వహించగా చివరి రోజు స్వామివారికి సుప్రభాత సేవ, నవనీత హారతి ,నిత్య ఆరాధన, నిత్య హోమం, పారమాత్మిక హోమం ,ఆలయ బలిహరణ ,నవ కుంభారాధన కలశ స్థాపన ,చక్రస్నానం పూర్ణాహుతి , ధ్వజ వరోహణ ,బేరి పూజ ,ద్వాదశ ప్రదక్షిణలు, స్వామివారి పవళింపు సేవతో ఉత్సవాలు ముగిశాయి .మహిళలు భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు .కార్యక్రమంలో మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలోని కుమ్మరిపాలెం నందు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఘనంగా జాతీయ సైన్సు దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. వారు వారి యొక్క ప్రాజెక్టు మీద చక్కటి వివరణ ఇచ్చి సూపర్ ల మెప్పు పొందారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు వారి పిల్లల యొక్క వివరణకు ఆనందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గండికోట అనంతకోటేశ్వరరావు మాట్లాడుతూ.. భారత మహా శాస్త్రవేత్త సర్ సివి రామన్ జ్ఞాపకార్థం ఈ వేడుకలు నిర్వహించినందుకు ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో దాగిన ప్రతిభను గుర్తించి బయటికి తీయవచ్చు అని అన్నారు. విద్యార్థులకు భారము లేని విద్యను అందించుటయే నారాయణ స్కూలు లక్ష్యం అని పేర్కొన్నారు. పాఠశాల ఏజీఎం మాట్లాడుతూ.. విద్యార్థుల యొక్క సర్వతో ముఖ అభివృద్ధి కోసం అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎంవి జానికి రామిరెడ్డి, హై స్కూల్ కోఆర్డినేటర్స్ యస్ భద్రారెడ్డి, గౌసియా, ఆర్ డి హెడ్ సింహాద్రి, అకడమిక్ డీన్ నరసింహారావు, అధ్యాపక ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా రెవిన్యూ అధికారి నారదముని**

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా జిల్లాలో ఎస్సీ, ఎస్టీల,విభిన్న ప్రతిభావంతుల అభ్యు న్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ప్రతి నెల నాలుగో శనివారం నాడు ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీల విభిన్న ప్రతిభావంతు లకు, ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నారు. ఈ నెల నాలుగో శనివారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందించి సమస్యలను తెలియజేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా రెవిన్యూ అధికారి నారద ముని సంబంధిత శాఖలకు ఆయా ఫిర్యాదు లను అందజేసి సమస్యలను వెంటనే పరిష్క రించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. నాలుగో శనివారం నాడు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుమారుగా 35 దరఖాస్తులు అందాయి.ఈ సందర్భంగా నారద ముని మాట్లాడుతు జిల్లాలో వెనుకబడిన వర్గాలు వారి సమస్యలకోసం ప్రత్యేకం గా చొరవ తీసుకోని ప్రతి నెల నాలుగవ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నా రు.ఈ అవకాశని ప్రజలు ఉపయోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నేడే మున్సిపల్ క్రీడా ప్రాంగణం స్విమ్మింగ్ పూల్ సొసైటీకి ఎన్నికలు

**- అదనపు కమీషనర్ చల్లా ఓబులేసు**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గానికి ఆదివారం జరగనున్న ఎన్నికల్లో 2,160 మంది సభ్యులు ఓటు హక్కు వినియోగించుకోవడానికి సర్వం సిద్ధం చేశామని ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫీషియో వైస్ ప్రెసిడెంట్, అదనపు కమీషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్, ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫిషియో జాయింట్ సెక్రటరీ, ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గ ఎన్నికల అధికారి సిహెచ్.శ్రీనివాస్ తెలిపారు. మార్చ్ 1న జరగనున్నఎన్టీఆర్ స్టేడియం పాలక వర్గ ఎన్నికలకు విధులు కేటాయించబడిన అధికారులు సిబ్బంది, అభ్యర్థులతో ఎన్నికల సరళి, నిబందనలపై ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి, అవగాహన కల్గించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల షెడ్యులు ప్రకారం మార్చ్ 1న ఎన్నికలు నిర్వహించుటకు సర్వం సిద్ధం చేశామని, ఈ ఎన్నికలకు విధులు కేటాయించబండిన అధికారులు సిబ్బందికి, పోటీ చేస్తున్న అభ్యర్థులతో ప్రత్యేక సమావేశాలు ఎన్నికలలో తీసుకోవాల్సిన చర్యలను వివరించామన్నారు. ఈ ఎన్నికలు ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతాయని, అనంతరం కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడించుట జరుగుతుందన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే ఓటర్లు తప్పనిసరిగా స్టేడియం సభ్యత్వ కార్డు లేక ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఫోటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా తెచ్చుకోవాలని, లేనిచో పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబడదని తెలిపారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. ఎన్నికలలో సెక్రెటరీ పోస్టుకి ఇద్దరు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కి 11 మంది (పురుషులు), ముగ్గురు (మహిళలు) మొత్తం 16 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. ఇప్పటికే వైస్ ప్రెసిడెంట్ (దామా మహేశ్వరరావు), జాయింట్ సెక్రెటరీకి (పాకనాటి ఉమామహేశ్వరరావు), ట్రెజరర్ కి (కండె కాంతారావు)ల నామినేషన్లు ఒక్కొక్కటి రాగా, ఆ పోస్ట్ లు ఎన్నిక లేకుండా ఏకగ్రీవమైనట్లు తెలిపారు.



## దుగ్గిరాల గ్రామంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలో శనివారం ఘనంగా టైలర్స్ డే వేడుకలను నిర్వహించారు. గ్రామంలోని ఏ వలి టైలర్ కేంద్రంలో నూతన కమిటీ నీ ఎన్నుకున్నారు. ముందుగా జెండా ను ఆవిష్కరించి 30 మంది విద్యార్థులకు దుస్తులు పెన్నులు స్వీట్స్ ను పంపిణీ చేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా షేక్ ఏ వలి కార్యదర్శిగా సయ్యద్ యూసుఫ్, ఉపాధ్యక్షులుగా సిలార్ బుడే, మరో ఎనిమిది మంది కమిటీ సభ్యులుగా ఉన్నారు. కార్యక్రమంలో నార్త్ పాఠశాల ఉపాధ్యాయురాలు శారద, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలంటూ కరపత్రాలు పంపిణీ



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండలపరిధిలోని తుమ్మపూడి గ్రామంలో దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలంటూ తుమ్మపూడి గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఏ కమలాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం కులాల ఎస్సీ హోదా అనేది చారిత్రక సామాజిక వివక్షకు గురైన వారికి ఇచ్చే రక్షణ కల్పించడం అయితే, రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా హిందూ సిక్కు బౌద్ధ మతాలకు మాత్రమే ఈ హోదాను పరిమితం చేయడం రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛకు ఆర్టికల్ 14, 15 లకువిరుద్ధమని తెలిపారు. మతం మారినంత మాత్రాన దళితులు ఎదుర్కొంటున్న సామాజిక వివక్షత పోలేదని అన్నారు. రఘునాథ్ మిశ్రా కమిషన్ సిఫార్సుల ప్రకారం మతంతో సంబంధం లేకుండా దళితులందరి కీ ఎస్సీ హోదా కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. సుప్రీంకోర్టులో పెండింగ్లో ఉన్న కేసులను త్వరిత గతిలో పరిష్కరించాలని కోరుతూ గుంటూరులో నిర్వహిస్తున్న రాష్ట్ర సెమినార్ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బి సాంబశివరావు, పి బద్రి, ఎం పీటర్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఉదయం 6 గంటలకే ప్రారంభమైన పెన్షన్ పంపిణీ

- ఇంటింటికీ వెళ్లి అర్హులైన అవ్వ, తాతలకు పెన్షన్ పంపిణీ
- ప్రజలకు అందుబాటులో నరసరావుపేట ఎమ్మెల్యే డా॥చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డా॥చదలవాడ అరవింద బాబు పట్టణంలో ఉదయం 6 గంటల నుంచే ఇంటింటికి వెళ్లి సామాజిక భద్రతా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితరులకు స్వయంగా వారి గృహాల వద్దకు చేరుకుని పెన్షన్ అందజేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా॥చదలవాడ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దే సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పెన్షన్ అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తులసి గ్రూప్ ఉద్యోగాలకు కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపిక



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** తులసి గ్రూప్ ఆధ్వర్యంలో శనివారం నరసరావుపేట లోని కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోసం క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌కు మొత్తం 50 మంది విద్యార్థులు హాజరయ్యారు. రాత పరీక్ష, హెచ్ ఆర్ ఇంటర్వ్యూ రౌండ్ల అనంతరం ముగ్గురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు తక్షణమే ఉద్యోగాల్లో చేరనున్నారు. ఈ కార్యక్రమాన్ని తులసి గ్రూప్ హెచ్ఆర్ ప్రతినిధి అయ్యప్పకుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు ఎంపికైన విద్యార్థులను అభినందించి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీఓ బాలు, డా॥ యోగేశ్వరరావు, సతీష్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా

- ఎస్. హెచ్. ఓ. లో అతి తక్కువ ఖర్చుకే మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా అతి తక్కువ ఖర్చుతో "మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు" నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ టీ. సేవకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాడీపేట లోని ఎస్. హెచ్. ఓ. స్పెషాలిటీ ల్యాబ్స్, మైప్యాత్ డయాగ్నొస్టిక్స్ సహకారంతో నిర్వహించే ఈ పరీక్షలలో కంప్లీట్ హెల్త్ చెకప్( 86 పరీక్షలు) ఇన్ ఫెర్టిలిటీ ప్రొఫైల్, అనీమియా ప్రొఫైల్, క్యాన్సర్ బయో మార్కర్స్, థైరాయిడ్, ప్రొలాక్టిన్, ఎల్. హెచ్, ఎఫ్. ఎస్. హెచ్ వంటి అన్ని రకాల హార్మోన్ పరీక్షలు, థైరాయిడ్, రొమ్ము (బ్రెస్ట్ ),సర్విక్స్ (గర్భాశయం ముఖద్వారం), యుటిరస్ ( గర్భాశయ ), ఓవరీ (అండాశయ) క్యాన్సర్లకు సంబంధించిన ఎఫ్. ఎన్. ఎ. సి, మెమోగ్రామ్, ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ వంటి పరీక్షలు ఉంటాయన్నారు. మరిన్ని వివరాలకు 2/1 బ్రాడీపేట లోని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో గానీ, 0863-2242995 ఫోన్ నెంబర్ లో గాని సంప్రదించవచ్చునన్నారు.

## పిడుగురాళ్లలో స్వచ్ఛ రథంను ప్రారంభించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** శనివారంనాడు పిడుగురాళ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, మండల ప్రజా పరిషత్ ఇన్చార్జి నాగ చంద్ర కుమారి స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వచ్ఛ రథంలోని వస్తువులను పరిశీలించి, సుపరిపాలనకు నిదర్శనంగా స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర లక్ష్యసాధనకు మార్గం చెత్త నుంచి సంపద సృష్టించడం అని అన్నారు. ఇంట్లో వ్యర్థాలు ఇస్తే, ఉపయోగపడే వస్తువులు ఇచ్చే ఈ స్వచ్ఛ రథం ప్రగతి పథంలో పయనిస్తోందని, దీని సేవలపై పల్లె ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాస్, పిడుగురాళ్ల పట్టణ టీడీపీ కన్వీనర్ పిల్లి చెన్నారావు, రూరల్ కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో ముగ్గురికి గాయాలు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** లగడపాడు గ్రామంలో వీధి కుక్కల దాడిలో వృద్ధుడికి గాయాలయ్యాయి. మరో ఇద్దరు సునీల్, రాజేంద్రలను కూడా పిచ్చికుక్క గాయపరిచిందని వారు తెలిపారు. పెదకూరపాడు లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వారు వైద్య చికిత్సలు పొందారు. గ్రామాలలో గుంపులుగా తిరుగుతున్న కుక్కలను పట్టుకుని పంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామ వాసులు కోరారు.

## నేడు పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ళ పట్టణంలోని కె కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజు న శ్రీ వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకున్న టువంటి 1993 - 1994 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కు గురువు విద్యార్థులు హజరుకాగలరు అని ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థిని విద్యార్థులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పూర్వ విద్యార్థులు అక్కల సుబ్బారెడ్డి జానపాటి సీతారామశర్మ శివారెడ్డి తదితరులు తెలిపారు.

## ట్రాఫిక్ సమస్యలు సృష్టించవద్దు - సీఐ మల్లికార్జునరావు



**తెనాలి మేజర్ న్యూస్ :** ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా సహకరించాలని బైక్ మెకానిక్ లను సీఐ మల్లికార్జునరావు ఆదేశించారు. వహబ్ చౌక్ లోని బైక్ మెకానిక్‌లకు ఆయన శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్లపై వాహనాల మరమ్మత్తులు నిర్వహించడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని సూచించారు. ట్రాఫిక్ కు అంతరాయం కల్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి (కొండ సింగరయ్య) వారి కళ్యాణం



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలం సింగరాయపాలెం తండా సమీపంలోని సింగరుట్ల శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ నరసింహ స్వామి (కొండ సింగరయ్య) వారి కళ్యాణం కొండ దిగువన కళ్యాణ మండపంలో శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా దంపతుల సమేతంగా పీటల మీద కూర్చొని స్వామివారికి తలంబ్రాలు పోశారు అనంతరం దాతల సహాయంతో కళ్యాణానికి వచ్చిన భక్తులకు వేలాదిమందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, మహిళలు నిర్వహించిన కోలాట ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది రాత్రికి స్వామివారిని గ్రామ కొరవీధుల్లో ప్రత్యేక వాహనంపై ఊరేగించారు తదుపరి రోజు ఆదివారం అనగా మార్చి ఒకటో తేదీన పిల్లుట్ల గ్రామంలో వసంత సేవ కార్యక్రమం ఉంటుందన్నారు ఈ కళ్యాణానికి ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల నుండిభారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

## ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి గానామృతం




**తెనాలి మేజర్ న్యూస్ :** స్థానిక బాలాజీ రావు పేట ప్రియా థియేటర్ ఎదురు గల కోట బద్రీనాథ్ గుప్తా స్థలం నందు శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏడుకొండలస్వామికి ఏడు శనివారములు శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృత కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి విశేష పూజాది కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ నేతృతంలో బృంద సభ్యులు, మహిళా భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు సుమారు 20 అడుగుల భూదాన విరాళమును ట్రస్ట్ సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా దాతలకు ట్రస్టు సభ్యులు జ్ఞాపిక ప్రసాదంను అందచేశారు. అనంతరం ట్రస్టు నిర్వాహకులు ఆర్ వి కిరణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతం కార్యక్రమం ఆరో పర్యాయం ఏడు శనివారాలు పాటు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ట్రస్టు ఆధ్వర్యంలో సుందర మనోహరంగా నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం, శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించనున్నట్లూ తెలిపారు. దివ్య క్షేత్రం నిర్మాణానికి భక్తుల నుండి భూ దాన విరాళం సేకరించడం జరుగుతున్నదని దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మూర్తి వెంకటేశ్వరరావు, మడుపల్లి చంద్రశేఖర్, జంజం రామారావు, గుడివాడ బాలకృష్ణ, ట్రస్టు లీగల్ సలహాదారులు బిఎంఎస్ దుర్గాప్రసాద్, ట్రస్ట్ సభ్యులు రొంపిచర్ల సురేష్, మాజేటి వెంకటేష్, గోలి సోమశేఖర్, కోట రవిశంకర్, వెచ్చా కిషోర్, సంకీర్తన బృందం సభ్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దేవరంపాడు నేతి వెంకన్న స్వామిని దర్శించుకున్న ఎంపీ లావు, ఎమ్మెల్యే కన్న



**రాజుపాలెం మేజర్ న్యూస్ :** మండలంలోని దేవరంపాడు కొండపై స్వయంభుగా వెలిసిన మత్యావతార నేతి వెంకన్న స్వామి వారి తిరుణాల మహోత్సవం లో పాల్గొన్న స్థానిక సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ముందుగా దేవాలయ అధికారులు, వేద పండితులు వీరికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి, వేదమంత్రాలతో స్వామివారి దర్శనం చేయించారు, ఈ సందర్భంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించిన శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ, పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి. స్వామివారి ఆశీస్సులు, తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జంగా రాజీనామా తిరస్కరించిన టిటిడి బోర్డు ఛైర్మన్



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి రాజీనామా ను బోర్డు ఛైర్మన్ బి ఆర్ నాయుడు తిరస్కరించారు. శనివారం తిరుమల లోని అన్నమయ్య అతిధి గృహం లో జరిగిన పాలకమండలి సమావేశంలో టిటిడి బోర్డు మెంబర్ పదవికి జంగా చేసిన రాజీనామాను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఆయన యధావిధిగా బోర్డు సభ్యులు గా కొనసాగుతారని ప్రకటించారు. గెస్ట్ హౌస్ కేటాయింపు లో ఒక దిన పత్రిక లో తనపై వచ్చిన ఆరోపణలకు మనస్తాపం చెందిన జంగా కృష్ణమూర్తి టిటిడి బోర్డు మెంబర్ పదవికి రాజీనామా చేశారు. రాజీనామా ను నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి పంపించారు. అప్పట్నుంచి బోర్డు కార్యకలపాలకు జంగా కృష్ణమూర్తి దూరంగా ఉంటున్నారు. బోర్డు సమావేశాలకు హాజరు కావడం లేదు. ఈ అంశం పై ముఖ్యమంత్రి చంద్రబాబు తనను కావాల్సిందిగా సూచించారు. అనివార్య కారణాల వలన ముఖ్యమంత్రి తో జంగా కృష్ణమూర్తి భేటీ వాయిదా పడింది. అప్పట్నుంచి సుమారు నెల రోజుల పాటు మళ్లీ ముఖ్యమంత్రి కార్యాలయం నుండి జంగా కు పిలుపు రాలేదు, ఆయన ముఖ్యమంత్రి తో భేటీ కి ప్రయత్నించలేదు. ఈ నేపథ్యంలో ఈ నెల 24 న పల్నాడు జిల్లా వినుకొండ పర్యటన కు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ను జంగా కృష్ణమూర్తి కలిశారు. ముఖ్యమంత్రిని కలిసిన నేపథ్యంలో రాజీనామా అంశంపై ఎలాంటి చర్చ జరగలేదని జంగా కృష్ణమూర్తి తెలిపారు. నాలుగు రోజుల అనంతరం టిటిడి పాలకమండలి సమావేశంలో ఛైర్మన్ జంగా రాజీనామా ను తిరస్కరించడం తో ఖచ్చితంగా ముఖ్యమంత్రి నుండి ఏదో అభయం వచ్చే ఉంటుందని పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం లో చర్చ జరుగుతోంది.

## మార్చి నెల పింఛన్ పంపిణీ చేసిన శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని ఆరు ఏడు వ వార్డులకు చెందిన వివిధ రకాల పింఛనుదారులకు పింఛన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభ్యులు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ది. 1..03.26 ఆదివారం కావడంతో ఇవ్వవలసిన పింఛన్ ఒకరోజు ముందుగా ది.31-01- 2026 న పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిన కారణంగా ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించామన్నారు. పిడుగురాళ్ల పట్టణ,మండలంలోని వృద్ధులకు, వితంతువులకు రూ. నాలుగు వేల రూపాయలు. వికలాంగులకు ఆరు వేల రూపాయలు పెన్షన్. అనారోగ్యంతో మంచంలో ఉన్నవారికి ఎనిమిది వేల రూపాయలు నుండి పదివేల రూపాయలు బ్రతుకు భారంగా భావించకుండా వారి అవసరాల నిమిత్తం సహాయపడే టీడీపీ ప్రభుత్వం మంచి సదుద్దేశంతో చేసే ఈ పనికి సచివాలయ ఉద్యోగులతో కలిసి పంపిణీ చేయడం జరిగినదన్నారు. ఈ పింఛన్ల పంపిణీ దేశవ్యాప్తంగా చూస్తే మహారాష్ట్రలో పదివేల రూపాయలు. గుజరాత్ లో 500 రూపాయలు. కర్ణాటకలో రూ. 1000. ఇది పేద ప్రజల పట్ల ఎన్ డి ఏ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఉన్న చిత్తశుద్ధి. ఇది ప్రజలు కూడా ఆలోచించాలి. ప్రభుత్వం ఏ రకంగా వర్క్ చేస్తుంది. ప్రతిపక్షాలు ఏ విధంగా బురద చల్లుతున్నారని, ఇలాంటి మంచి కార్యక్రమాల్లో టీడీపీ కార్యకర్తలు మేము సైతం అని మమ్ములను కూడా భాగస్వామ్యం చేసే అవకాశం కల్పించినందులకు మాకు చాలా సంతోషంగా ఉన్నదనీ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ ఇరువూరి శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలతోనే సమాజ ప్రగతి - కె. ఎస్. లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా శాస్త్రజ్ఞులు దశాబ్దాల పాటు అవిరళ కృషి జరిపి సాధించిన నూతన ఆవిష్కరణలతోనే సమాజ ప్రగతి సాధ్యమైందని, వారే నిజమైన హీరోలని, నేటి యువత శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకొని శాస్త్రీయంగా ఆలోచించాలని శాసనమండలి మాజీ సభ్యులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు తెలిపారు. ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గుంటూరులోని హిందూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో వుయి ఆర్ విత్ యు, రోటరీ క్లబ్, జన విజ్ఞాన వేదికలు సంయుక్తంగా నిర్వహించిన ఆటమ్స్ సైన్స్ ఎగ్జిబిషన్ - 2026 లో 80 కి పైగా సృజనాత్మక ప్రాజెక్టులను వివిధ విద్యాసంస్థల బాలబాలికలు ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ వందలాది సంవత్సరాల క్రితం జీవించిన డార్విన్, న్యూటన్, ఐన్ స్టీన్, సర్.సి.వి. రామన్ లాంటి శాస్త్రవేత్తలను జాతీయ సైన్స్ దినోత్సవం రోజు గుర్తు తెచ్చుకొని గౌరవించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎంక్యూరీ రచించిన ఆధునిక భారత శాస్త్రవేత్తల పుస్తకాన్ని డాక్టర్ రమణ యశస్వి తోపాటు అతిధులు ఆవిష్కరించారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలు, కుల మతాల పరిధి దాటి శాస్త్రీయ దృక్పథంలో ఆలోచించగలిగితేనే దేశ భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందని తెలిపారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ స్థూల జాతీయ ఉత్పత్తిలో అమెరికా 3.5 శాతం, దక్షిణ కొరియా 4.8 శాతం శాస్త్రీయ పరిశోధనలపై ఖర్చు చేస్తుంటే మన దేశం కేవలం 0.6 శాతం మాత్రమే వ్యయం చేస్తుందని పేర్కొన్నారు. అమెరికా 432, ఇంగ్లాండ్ 148, జర్మనీ 115 నోబెల్ బహుమతులు ను సాధించగా, మనం కేవలం 5 నోబెల్ బహుమతులు పొందడం బాధాకరమన్నారు. వుయి ఆర్ విత్ యు చారిటబుల్ ట్రస్ట్, ఆటమ్స్ ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎస్. అయ్యప్ప ప్రసంగిస్తూ 2018లో విద్యార్థిగా ఉంటూ సేవా కార్యక్రమాలను ప్రారంభించామన్నారు. 85 మంది ప్రతిభ గల పేద విద్యార్థులను దత్తత తీసుకొని ప్రతి ఏటా సుమారు 25 లక్షలు ఖర్చు చేస్తున్నట్టు తెలిపారు. తమ బృందం లో ఉన్న 50 మంది విద్యార్థులు సమిష్టిగా సమాజానికి ఏదైనా మంచి పని చేద్దామని, సమాజంలో మార్పు తీసుకొద్దామని కృషి చేయడం ఆనందదాయకమన్నారు. జిల్లా స్థాయిలో జరిగిన ఆటమ్స్ సైన్స్ ఎగ్జిబిషన్ లో ప్రథమ బహుమతి పెరల్స్ హై స్కూల్, ద్వితీయ బహుమతి వేములూరి పాడు జిల్లా పరిషత్ హై స్కూల్, తృతీయ బహుమతి పట్టాభిపురం హైస్కూల్ లకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు పొందారు. అతిధుల చేతుల మీదుగా విజేతలందరికీ బహుమతులను అందజేశారు. న్యాయ నిర్ణీతలుగా హిందూ కళాశాల విశ్రాంత వృక్ష శాస్త్ర ఆచార్యులు డా॥ దుర్గాప్రసాద్, ప్రధానోపాధ్యాయులు వీరప్పయ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సెంటెనియల్ అధ్యక్షులు డా॥ వీర రాఘవరావు ఆతుకూరి, ప్రముఖ ఇ.ఎన్.టి. వైద్య నిపుణులు డాక్టర్ చందు నీలిమ, మలినేని విద్యాసంస్థల అధినేత డా॥ పెరుమళ్ళు మలినేని, జన చైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ధనుంజయ రెడ్డి పాల్గొన్నారు.

## ఈశ్వర్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ నరసరావుపేట, యన్. యస్. యస్ ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్తంగా కనపర్రు గ్రామంలో ఉచిత దంత వైద్య శిభిరాన్ని శనివారం నిర్వహించటం జరిగిందని రోటరీ క్లబ్ నరసరావుపేట ప్రెసిడెంట్ షేక్. కరీం మోహిద్దీన్ తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా రోటరీ క్లబ్ నరసరావుపేట ప్రెసిడెంట్ షేక్. కరీం మోహిద్దీన్, నరసరావుపేట స్మైల్ దంత వైద్యశాల నిపుణు లు డా॥ నంబుల శివన్నారాయణ, కనపర్రు జెడ్.పి.హెచ్. యస్ ప్రధానోపా ధ్యాయులు ఐ. మోహన రెడ్డి పాల్గొని జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలలో ప్రారంభించడం జరిగింది. రోటరీ క్లబ్ నరసరావుపేట ప్రెసిడెంట్ షేక్. కరీం మోహిద్దీన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కోసం ఈ ఉచిత దంత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థుల, పేదవారి ఆరోగ్య ప్రమాణాల్ని మెరుగు పరచడం కోసం తమ రోటరీ క్లబ్ సంస్థ నిభద్ధతతో పనిచేస్తుం దని తెలిపారు. స్మైల్ దంత వైద్యశాల నిపుణు లు డా॥ నంబుల శివన్నారాయణ మాట్లాడుతూ సాధారణంగా దంతాలకు వచ్చే సమస్యలు అంతవేగంగా తగ్గవని పేర్కొన్నారు. దంతాలు ఆరోగ్యంగా లేకుంటే అవి శారీరక అనారోగ్యా లకు కారణమవుతుంటాయని, దంత సమ స్యలు నిత్య జీవితంలో తీవ్ర అసౌకర్యా నికి గురిచేస్తాయన్నారు. దంత సమస్యల నివార ణకు అవగాహన పెంచుకుని పరీక్షలు చేయిం చాక తగు చికిత్స తీసుకోవడం ఒక్కటే మార్గ మన్నారు. 272 మంది విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్న వారికి మందులను, ఉచిత టూత్ పేస్టును విద్యార్థులకు అందజేశామని కనపర్రు జెడ్.పి.హెచ్.యస్ ప్రధానోపాధ్యాయులు ఐ. మోహన రెడ్డి తెలియజేసారు. ఈ ఉచిత దంత వైద్య శిభిరంలో కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. నాగమల్లేశ్వర రావు, కనపర్రు జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల విద్యార్థులు, రోటరీ క్లబ్ సభ్యులు పున్నారావు, ఇతర రోటేరియన్స్ నరసరావుపేట, యన్.యస్.యస్ ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్. గంగాధరరావు పాల్గొన్నారు.

## వక్ఫ్ బై యూజర్ మసీదులో అనుమతి లేని కట్టడాలను నిలిపి వేయాలి

### - ఏపీ ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు మహమ్మద్ కలీం



**గుంటూరు మేజర్ న్యూస్ :** పెదకాకాని గ్రామంలో వేంచేసి ఉన్న హజరత్ బాజీ షాహిద్ బాబా దర్గా ప్రాంగణంలో దాదాపు దశాబ్ద కాలంగా స్థానికులు, దాతల సహకారంతో మస్జిద్ ఏ ఇలహి పేరిట వక్ఫ్ బై యూజర్ భూమిలో అప్పటి వక్ఫ్ అధికారుల అనుమతితో 300 గజాలు కేటాయించగా అందులో 150 గజాలలో మసీదు నిర్మాణం చేసి మిగిలిన భూమి మసీదు పునర్నిర్మాణం అవసరాల రీత్యా వినియోగించుకుం టున్నారని ఇప్పుడు ప్రభుత్వం అనుమతి లేని ఒక సంఘం ఖాళీ స్థలంలో వ్యాపార దుకాణాల నిర్మాణం ద్వారా లాభాలు పొందాలని చూస్తుందని ఏపీ ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు మహమ్మద్ కలీం శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆరోపించారు. మసీదు నిర్మాణం అనంతరం స్థానిక ముసల్లీలతో సెల్ఫ్ స్టైల్ కమిటీ ఏర్పరచుకొని కొన్నాళ్ల తర్వాత ఆ కమిటీ లో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసుకొని మళ్ళీ కమిటీని ఏర్పరచుకున్నట్టు తెలుస్తుందన్నారు. మూడేళ్ల క్రితం రాష్ట్ర వక్ఫ్ సంస్థ అధికారులకు ఈ కమిటీ వారు వక్ఫ్ సంస్థ గుర్తింపు కలిగించాలని కోరుతూ లేఖ రాసినట్లు తెలిసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదాయం లేని మసీదులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఇమామ్, మౌజన్ల గౌరవేతనం పథకం తమకు ఆలస్యం గా అందుతున్న కారణంగా బాజీ బాబా దర్గా నుండి భక్తుల ద్వారా వచ్చే కానుకల నుండి అయిన ఇమామ్, మౌజన్ ల గౌరవ వేతనం అందించేలా కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర వక్ఫ్ అధికారులను వినతి పత్రం ఇచ్చినట్లు తెలుస్తుందన్నారు. మసీదు నిర్మాణం చెయ్యగా మిగిలిన స్థలములో దుకాణాలను నిర్మించాలని కమిటీలో కొంతమంది ప్రయత్నిస్తున్నట్లు తెలిసిందన్నారు. మసీదు నిర్మాణానికి సహకరించిన దాతలు, స్థానికులు దీనిని వ్యతిరేకిస్తున్నార న్నారు. వక్ఫ్ బై యూజర్ భూమిలో వక్ఫ్ గుర్తింపు లేని కమిటీ వక్ఫ్ అనుమతి లేకుండ వాణిజ్యపరమైన కట్టడాలను నిలిపి వేయాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర వక్ఫ్ సంస్థ పాలకవర్గం, సి ఈ వో వారు ఈ విషయమై పూర్తి విచారణ జరిపి, ముసల్లీల ద్వారా ఎన్నుకోబడిన సెల్ఫ్ స్టైల్ కమిటీ కాల పరిమితిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని సంఘం అధ్యక్షులు, మహమ్మద్ కలీం ప్రభుత్వాన్ని కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా పోలీసుల ఆధ్వర్యంలో శనివారం భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళల సాధికారత, హక్కుల పరిరక్షణ, భద్రతపై అవగాహన కల్పించేందుకు చేపట్టారు. ఈ ర్యాలీ రిలయన్స్ ట్రెండ్స్ నుండి పల్నాడు రోడ్ మీదుగా కొనసాగి ప్రధాన వీధుల గుండా సాగింది. మహిళా పోలీస్ సిబ్బంది, విద్యార్థిను లు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు.

అనంతరం వన్ టౌన్ ఎస్ఐ అరుణ మాట్లాడుతూ మహిళలు తమ హక్కు లపై అవగాహన పెంపొందించు కోవాలని, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మహిళలపై జరిగే అన్యాయాలకు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.



# ఐవిఆర్ఎస్‌లో డీలర్లు అధికారులపై నెగిటివ్ రెస్పాన్స్

- జిల్లాకు చెడ్డ పేరు తెస్తున్న ఏఫ్ పి షాపుల నిర్వహకులు
- ఎల్ పిజి డిస్ట్రిబ్యూటర్లు, చౌక ధరల దుకాణదారుల సమీక్షలో జేసీ






**గుంటూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్ :** చౌక ధరల దుకాణముల విషయమై గత ఏడు మాసములుగా జరుగుతున్న ఐవిఆర్ ఎస్ లో ప్రజల నుండి కొంతమంది డీలర్ల పై నెగిటివ్ రెస్పాన్స్ వచ్చినదని, దీనివలన ఖచ్చితంగా జిల్లాకు చెడ్డ పేరు తెస్తున్నదని జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాత్సవ డీలర్ల పనితీరు, అధికారుల నిర్లక్ష్యం పై మండిపడ్డారు. ప్రభుత్వం వారు నిర్వహించే ఐవిఆర్ ఎస్ సర్వే నందు గుంటూరు జిల్లా నెగటివ్ ఫీడ్ బ్యాక్ లో ఉన్నందున ఎల్ పిజి డిస్ట్రిబ్యూటర్ల తోను చౌక ధరల దుకాణాదారుల తో శనివారం గుంటూరు కలెక్టరేట్ మినీ శంకరన్ మీటింగ్ హాలులో సమావేశం ను నిర్వహించడం జరిగినది . ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్, గుంటూరు జిల్లా పౌర సరఫరాల అధికారి వారు పాల్గొన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాత్సవ మాట్లాడుతూ ప్రతినెల ముఖ్యమంత్రి ఐవిఆర్ ఎస్ సర్వేలో విషయంలో చాలా నిశితముగా రివ్యూ చేస్తున్నారనియు, గత ఏడు మాసములుగా నిర్వహిస్తున్న ఐవిఆర్ ఎస్ సర్వేలో గుంటూరు జిల్లాలో గ్యాస్ ఏజెన్సీ లనందు 30 శాతం కంటే ఎక్కువగా నెగిటివ్ రెస్పాన్స్ వచ్చిన వారితో సమావేశములో గ్యాస్ డెలివరీ బాయ్స్ కొంతమంది వినియోగదారుల వద్ద నుండి అదనముగా వసూలు చేయుచున్నారని, అట్టి అలవాట్లు మానుకోవాలని హెచ్చరించినారు. ఎవరైనా ఇంకనూ మాట వినని వారయితే వారిని తొలగించమని కోరినారు. ఇక ముందు జాగ్రత్తలు తీసుకొని ప్రతి నెల నిర్వహించు ఐవిఆర్ ఎస్ సర్వేలో రెండు ప్రశ్నలకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చేలాగా పనితీరు ను మెరుగుపరచుకోవాలన్నారు. మరీ ముఖ్యంగా 65 వయస్సు పై బడినవారలకు/వృద్ధులకు డోర్ డెలివరీ చేయకపోవడం వల్ల, సమయపాలన పాటించక పోవడశీ వలన, ఇతర కారణాల వలన డీలర్ల పై వ్యతిరేకత వస్తున్నదని తెలుపుచూ, ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రతి డీలరు కార్డుదారులతోను మర్యాదగా ప్రవర్తించాలి. షాపులు సమయపాలన పాటించాలి. వృద్ధులకు/దివ్యాంగులకు, మంచంలో ఉన్న వ్యాధిగ్రస్తులకు ప్రతినెల 26 నుండి 31 వరకు వారి ఇంటి వద్దనే సరుకులు ఖచ్చితంగా పంపిణీ చేయాలి. కార్డుదారులకు బియ్యము తప్ప డబ్బులు ఇవ్వకూడదని, ప్రతి డీలరు రెండు ప్రశ్నలకు విధిగా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చేలాగా పనితీరు ను మెరుగు పరచుకొనమని కోరియున్నారు. చూసుకోవాలి. కార్డుదారులు షాపునకు వచ్చినప్పుడు క్యూ ఆర్ కోడ్ తో రెస్పాన్స్ ని ఆన్లైన్లో చూపించాలి. పైన తెలిపిన అంశముల విషయముల పై చౌక ధరల దుకాణాదారులు నిర్లక్ష్యం వహించినచొ' వారి పై కఠిన చర్యలకు సిఫారసు చేస్తామని హెచ్చరించారు.

## అవ్వ తాతల చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

-మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**అవ్వ తాతల చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య అన్నారు.అమరావతి రాజధాని నిర్మాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ సూచనల మేరకు పింఛన్లను ఒకటవ తారీకు ఆదివారం రావడంతో దానిని ముందుగానే పంపిణీ చేయాలని సూచించడంతో పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు,సీనియర్ నాయకులు మద్దినేని వెంకట సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు బెల్లంకొండ రామ గోపాల్ రావు,గల్లా బాబురావు, పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు షేక్ ముంతాజ్, స్టేట్ అంగన్వాడి డ్వాక్రా జనరల్ సెక్రెటరీ గంగినేని లీలావతి, నాయకులు పెదకూరపాడు, లింగంగుంట్ల ,పొడపాడు, ముసాపురం, పాటిబండ్ల, గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలతో కలసి పంపిణీ చేశారు.

# ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పని చేయలేదు- వైస్ చైర్మన్ నాగవేణి

- శంకుస్థాపన చేసి 8 నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోలేదు
- హ్యాపీ సండే నిర్వహణ సమాచారం లేదు
- కౌన్సిల్ లో సభ్యుల ధ్వజం





**తెనాలి, మేజర్ న్యూస్ :** తన పదవీకాలం మరికొద్దిరోజుల్లో ముగుస్తున్నది. ఐదేళ్ల పదవీ కాలంలో తన వార్డులో ఒక్కటంటే ఒక అభివృద్ధి పని జరగలేదు. వార్డులో ప్రజలకు ఏమి సమాధానం చెప్పాలో అర్థం కావడం లేదు. ఇందుకు అధికారుల తీరే కారణమని మున్సిపల్ వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి కన్నీటి పర్యంతమయ్యారు. తెనాలి పట్టణంలోని 40వ వార్డు కౌన్సిలర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై వైస్‌చైర్మన్‌గా ఉన్నాను. 17 రోజుల్లో వైస్‌చైర్మన్, కౌన్సిలర్ పదవీ కాలం ముగియనుంది. చిన్న రోడ్లు కావడం వలన వాటిని నిర్మించేందుకు ఎవరు ముందుకు రావడం లేదని, వాటిని 15వ ఆర్థిక సంఘ నిధులతో అతి కొద్ది రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఎంఈ శ్రీకాంత్ హామీ ఇచ్చారు. మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశాన్ని కౌన్సిల్ హాల్‌లో శనివారం నిర్వహించారు. సమావేశానికి చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షత వహించారు. ముందుగా మార్కెట్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన కౌన్సిల్ హాల్‌ను ఆమె ప్రారంభించి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం ప్రారంభంకాగానే అయేషా మీరా మృతికి సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కౌన్సిలర్ల ప్రొటోకాల్ ఏమిటో తెలియజేయాలని, తన వార్డులో హ్యాపీ సండే నిర్వహించి ఎందుకు తనకు సమాచారం ఇవ్వలేదని 15వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు ప్రశ్నించారు. ఉద్యోగుల అలసత్వం వలన సమాచారం ఇవ్వలేకపోయామని మరోసారి ఇలా జరగకుండా చూస్తామని కమిషనర్ జెఆర్ అప్పలనాయుడు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వలన మున్సిపల్ ఆస్థి అయిన నైట్ షెల్టర్ భవనం శిథిలావస్థకు చేరిందని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ మొగల్ అహ్మద్ ఆరోపించారు. కౌన్సిల్ గడువు ముగియనున్న నేపథ్యంలో తెనాలి పట్టణంలో పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య కోరారు. త్వరలో ప్రారంభోత్సవాలు నిర్వహిస్తామని ఎంఈ హామీ ఇచ్చారు. తన వార్డులో కాల్వలకు శంకుస్థాపన చేసి 8నెలలు దాటినా ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదని కౌన్సిలర్ ఆవుల కోటయ్య, చెంచుపేట ఈద్గా నుంచి రైల్వేట్రాక్ వరకు ఉన్న రోడ్డు మంజూరై నెలలు దాటుతున్న పనులు ప్రారంభం కాలేదని కౌన్సిలర్ కొమరబత్తుని జయపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లుల విడుదలలో జాప్యం జరుగుతుండటం వలన కాంట్రాక్టర్‌లు పనులు చేయడం లేదని ఎంఈ తెలిపారు. 11వ వార్డులో రక్షిత మంచినీటి పైప్ లైన్ లీక్‌లు ఎక్కువగా ఉన్నాయని వాటిని బాగు చేయాలని, అలాగే కుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించాలని కౌన్సిలర్ కఠారి రత్నకుమారి కోరారు. 26వ వార్డులో కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభించాలని, 27వ వార్డులో నిర్మించిన కల్వర్టు అస్తవ్యస్థంగా ఉందని దానిని సరి చేయాలని, 32వ వార్డు పరిధిలో కుళాయి కనెక్షన్‌లు లేనివారి పన్నులను రద్దు చేయాలని కౌన్సిలర్లు షేక్ ఇస్మాయేల్, బోయపాటి అరుణ, మట్లపూడి సంధ్యారాణి, అన్నం పిన్నారావులు కోరారు. అభివృద్ధి పనులకు టెండర్లు వేసిన కాంట్రాక్టర్‌లకు నిర్దిష్ట గడువు విధించి ఆలోపు పనులు చేయకపోతే ఆ డిపాజిట్‌ను ప్రభత్వానికి అప్పగించి వారిపై చర్యలు తీసుకునే విధంగా చూడాలని కౌన్సిలర్ పేరం సంజీవరెడ్డి కోరారు. ఫాగింగ్‌ను సక్రమంగా చేయించాలని, దోమల నియంత్రణకు, పారిశుద్ధ్య మేరుగుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు తాడిబోయిన రామయ్య, అడుసుమల్లి వెంకటేశ్వరరావు కోరారు. 10 అంశాలు చదివిన తరువాత అజెండాను ఆమోదిస్తున్నట్లు చైర్‌పర్సన్ రాధిక ప్రకటించారు. సమావేశంలో వైస్‌చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వా యేసుబాబు, ఏసీపీ వాణి, పలు విభాగాల అధికారులు, కౌన్సిలర్లు, కో--ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## ల్యాండ్ పూలింగ్‌కు నాయకులు కృషి చేయాలి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** రాజధాని ల్యాండ్ పూలింగ్ గ్రామాలైన అమరావతి మండలంలోని మద్దూరు, ఎండ్రాయి, కర్లపూడి గ్రామాల రైతులతో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను వేగవంతం చేసేలా స్థానిక నాయకులు కృషి చేయాలని అన్నారు. రైతులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసి తమ భూములు ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చేలా కృషి చేయాలని ఆయన అన్నారు.ఎంత త్వరగా ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పూర్తి అయితే అంత త్వరగా రాజధాని అభివృద్ధి చెంది రైతులు లబ్ధి పొందుతారన్నారు.రాష్ట్ర అభివృద్ధితో పాటు రైతు సంక్షేమమే లక్ష్యంగా ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందన్నారు.ముఖ్యమంత్రి పై నమ్మకంతో రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్లు పంపిణీ

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**తాడికొండ మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో పలు గ్రామాలలో శనివారం నాడు తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న సామాజిక పింఛన్ను ఆయన ఇంటింటికి తిరిగి అందజేశారు. వివరాల్లోకెళ్తే తాడికొండ మండలంలోని దామరపల్లి గ్రామంలో 5 లక్షల రూపాయలతో నిర్మించబోతున్న సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేసి అనంతరం



ఫణి ధరం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సామాజిక పెన్షన్లు అందజేశారు. అనంతరం మండలంలో స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఈ స్వచ్ఛరథం ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ప్రజలను కోరారు..ఈ రథంలో మీ ఇంటిలో ఉన్న చెత్తను వేసి, అవసరమైన సరుకులను తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి కార్యకర్తలు కూటమి నాయకులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

## విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్స్‌కు శంకుస్థాపన



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని గ్రామంలో 72 లక్షల రూపాయలతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్స్ కు శంకుస్థాపన చేశారు. నూతన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ కు 72 లక్షల రూపాయల తో. నిర్మించనున్న కార్యక్రమాన్ని ఎంపీపీ షేక్ , జబీన్, గ్రామ సర్పంచ్ సిద్దిల శ్రీ వాణి ఉజ్వల హరిణి, ఎంపిటిసి 1 పసుపులేటి సాయి చైతన్య ,ఎంపీటీసీ టు గెరా బుల్లెమ్మాయి ,మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్, మండల ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో కేజే నె ప్రూా పాల్గొన్నారు. కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యులు శ్రీ వల్లి, రహమున్నిస్సా. పంచాయతీరాజ్ ఏఈ సాంబిరెడ్డి, ఉపసర్పంచి తుమ్మపూడి స్వప్న, గ్రామ పార్టీ అధ్యక్షులు కాబోతు దేవదాసు ,అంచే మారుతి వరప్రసాద్ ,కే శివరామకృష్ణ ,ఎం అశోక్, రవి చంద్ ,రోశయ్య, ఎం నాగేశ్వరరావు ,పంచాయతీ అధికారులు , పి హెచ్ సి సిబ్బంది ,కూటమ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 247 రికవరీ ఫోన్లు అందించిన ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సుమారు రూ.50 లక్షల విలువచేసే 247 రికవరీ మొబైల్ ఫోన్లను శనివారం బాధితులకు అందజేశారు. సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే అవి దుర్వినియోగం కాకుండా జజు×= వెబ్ సైట్ కి, జాతీయ సైబర్ క్రైమ్ నంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో 4,074 మొబైల్ ఫోన్ల రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఎస్పి వివరించారు. సెల్ ఫోన్లు రికవరీచేసి బాధితులకు అందజేయటంలో కృషి చేసిన ఐటీ కోర్ సిఐ నిషార్ భాష, హెడ్ కానిస్టేబుల్ హెడ్ కానిస్టేబుల్ కిషోర్, రమేష్, కానిస్టేబుళ్లను ఎస్పీ అభినందించారు.



ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## గీతాంజలి స్కూల్స్ నందు ఘనంగా సైన్స్ డే వేడుకలు



**వినుకొండ మేజర్ న్యూస్ :** స్థానిక గీతాంజలి స్కూల్స్ నందు ఘనంగా సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలను సందర్శించిన ప్రిన్సిపాల్ శ్రీమతి తేళ్ళ కృష్ణవేణి విద్యార్థులకు సైన్స్ డే శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు అపారమైన తెలివితేటలు కలిగి వుంటారు అని వారిని సానబట్టి వాటిని వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులది అని కాబట్టి ప్రతి ఒక్కరూ సైన్స్ దృక్పథంతో చిన్నారులను ముందుకు నడిపించాలి అని కోరారు. అనంతరం చిన్నారులు ఏర్పాటు చేసిన సైన్స్ నమూనాలు చూపరులను విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దాట్లవారి పాలెం పెన్షన్ల పంపిణీ
### కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు



**వినుకొండ మేజర్ న్యూస్ :** నూజెండ్ల మండలం తలార్లపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని దాట్లవారి పాలెం గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోలాహలంగా సాగింది. శనివారం ఉదయం లబ్ధిదారులకు నాయకులు, సచివాలయ సిబ్బంది నేరుగా పెన్షన్ల నగదును అందజేశారు. ఈ కార్యక్రమానికి వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి, యూనిట్ ఇన్చార్జ్ కుంట కోటిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం పేద, వృద్ధుల సంక్షేమం కోసం అందిస్తున్న ఈ సాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నాయకులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు గుడిపూడి యేసురత్నం, సీనియర్ నాయకులు జక్కిరెడ్డి అబ్బిరెడ్డి, ఆళ్ల గురువారెడ్డి, బైలడుగు తులసారావు, మాదాల ఎలమంద, మద్దిరెడ్డి కేశవరెడ్డి, మద్దిరెడ్డి సుబ్బారెడ్డి, బూత్ కన్వీనర్ మక్కెళ్ళ వెంకట్రావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాప్యానికి, వైకల్యానికి... "భరోసా"
- మండల ప్రత్యేక అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా॥ శ్రీనివాసరావు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** వృద్ధాప్యానికి, వైకల్యానికి, ఒంటరి మహిళలకు ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ జీవన భరోసాను కల్పిస్తుందని మండల ప్రత్యేక అధికారి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన ఎంపిడిఓ పి రత్నం తో కలిసి ముప్పాళ్ళ మండలంలోని తొండపి గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రత్నం మాట్లాడుతూ మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 5994 ఉన్నాయన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ ఉద్యోగులతో పింఛన్లను పారదర్శకంగా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ఒ ఏడుకొండలు, సచివాలయం సిబ్బంది ఉన్నారు. దమ్మాలపాడు లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను పంపిణీ : మండలంలోని దమ్మాలపాడు లో పూర్తి వైకల్యంతో మంచానికే పరిమితమైన శ్యామల శివకుమారి కి రూ. 15000 లు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను డిప్యూటీ ఎంపీడీవో ఎమ్మెస్ జీవో కేవీ. శివ ప్రసాద్ అందించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సౌజన్య, ఆశా ఎస్.కె. ఖాసింబి ఉన్నారు.



## వేస్ట్, హెయిర్ పిక్కర్లకు జీవనోపాధి పరికరాలు పంపిణీ చేసిన జేసీ సంజనా సింహా



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేటలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వేస్ట్ పిక్కర్లు, హెయిర్ పిక్కర్లు, దళిత గిరిజన మహిళల జీవనోపాధి మెరుగుపర్చేందుకు 10 మందికి వివిధ రకాల యూనిట్లను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సింహా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేసీ సంజనా సింహా మాట్లాడుతూ మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడితేనే నిజమైన స్వేచ్ఛ, ఆర్థిక స్వావలం బన సాధ్యమవుతుందని అన్నారు. వేస్ట్ పిక్కర్లు, హెయిర్ పిక్కర్ల సంక్షేమం కోసం డి.బి.ఆర్. సి సంస్థ చేపడుతున్న కార్యక్రమా లను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత మందికి సహాయం చేయాలని ఆకాంక్షించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ మెప్మా డిపార్ట్మెంట్ ఎంఓయూ, ఎన్ఎస్కెఎఫ్డీసీ, నమస్తే పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేస్ట్ పిక్కర్లు, హెయిర్ పిక్కర్ల ప్రొఫైలింగ్, వ్యాలిడేషన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే డిజిటల్ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, మార్చి 2 నుండి మార్చి 8 వరకు మహిళా హక్కుల ప్రచారోద్యమం నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఇంచార్జి రెవెన్యూ అధికారి బి.నారాయణ ముని, ఏఓ కె.శ్రీనివాస రావు, డి.బి.ఆర్.సి ప్రతినిధులు సాంబయ్య తోకల, గడ్డిపర్తి కోటి రత్నం తదితరులు పాల్గొన్నారు.

### - మహిళలు ఆర్థికంగా నిలబడాలి జేసీ సంజనా సింహా



## బత్తుల మురళి దంపతుల 50 వ వివాహ వార్షికోత్సవ వేడుకలు
### - దంపతులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో మల్లమ్మ సెంటర్లో బత్తుల మురళి స్వగృహమునందు భక్తుల మురళి విజయలక్ష్మి దంపతుల 50వ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఎన్నో సంవ త్సరాలుగా నరసరావు పేట పట్టణంలో సేవలు అందిస్తున్న బత్తుల మురళి దంపతుల వివాహ వేడుకలు 50వ సంవత్సరంలోకి అడుగుతున్న సందర్భంగా వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కపలవాయి విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్ఎస్ఎన్ కాలేజీలో, అనేక సేవా సంస్థలకు వారి కుటుంబం 100 సంవత్సరాలుగా సేవలు అందిస్తుందని కొరియాడినారు. నాగసరపు సుబ్బరాయగుప్త మాట్లాడుతూ కలెక్టర్ ఆఫీస్ నందు, ఆర్యవైశ్య మహాసభ సంఘాలలో తన వంతు సహాయ సహకారాలు అందించిన బత్తుల మురళీకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మిట్టపల్లి రమేష్, ఏలూరి శశి కుమార్, చేగు వెంకటేశ్వరరావు, మేదరమెట్ల రామ శేషగిరిరావు, అత్తులూరి సుబ్బారావు, వనమా సాంబశివరావు, గట్టుపల్లి సత్యనారాయణ, మట్ట ప్రసాద్, తాళ్లూరి సత్యనారాయణ, వల్లెపు కృపారావు, మేళ్లచెరువు వీరాంజనేయులు, మిరియాల నాగప్రసాద్, తడికమల్ల బాలా ఆంజనేయులు, ఊటుకూరి అప్పారావు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సభ్యులు, అన్నదాన సత్ర కమిటీ సభ్యులు, మహిళా ప్రముఖులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యాన్ని పూర్తిగా ప్రమాదంలోకి నెట్టిన మెడికల్ మాఫియా పై సిపిఐ రణభేరి
### - డ్రగ్స్ మెడికల్ మాఫియా ని అరికట్టండి
### - సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ నియంత్రణ శాఖ అవినీతి, మెడికల్ మాఫియా, కార్పొరేట్ హాస్పిటల్ మెడికల్ ఫార్మా వల్ల ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతు న్నాయని సామాన్య ప్రజల ఆరోగ్యం తీవ్రమైన హాని జరుగుతోందని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి




వరప్రసాద్ అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు శనివారం నరసరావుపేట పట్టణంలో పల్నాడు రోడ్డు నందు గల జిల్లా మెడికల్ కార్యాల యం వద్ద సిపిఐ పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యం లో జరిగిన నిరసన ధర్నాకు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బూదాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించి నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ మాఫియా ఫార్మా మెడికల్ రంగాల అవినీతి అక్రమాలు కల్తీ మందులు డ్రగ్స్ నియంత్రణ అధికారుల అవినీతి వలన ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం జరుగుతుందని లక్షలాది ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న నేపథ్యంలో డ్రగ్స్ మెడికల్ మాఫియా పై రణభేరి మ్రోగించి వారి అవినీతి అక్రమాలను కల్తీ మందులను అరికట్టడం కోసం ప్రజల ప్రాణాలు కాపాడడం కోసం సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. ప్రజలందరూ హోల్ సేల్ మెడికల్ షాపులలో మెడికల్ షాపులలో క్రింది స్థాయి నుండి కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ లో ప్రతినిత్యం జరుగుతున్న కల్తీ మందులపై డ్రగ్స్ నియంత్రణ అధికారులు నెలవారి వేల కోలది రూపాయల మామూలు వసూళ్ల వలన జరుగుతున్న అవినీతిపై ఫార్మా రంగంలో తయారవుతున్న కల్తీ మందులపై హాస్పిటల్స్ కు పంపుతున్న రోగులకు పంపిన రోగులను బట్టి ఆయా హాస్పిటల్ యాజమాన్యం క్రింది స్థాయి డాక్టర్స్ కు ఇస్తున్న లంచం సామాన్య హాస్పిటల్ నుండి కార్పొరేట్ స్థాయి హాస్పిటల్ వరకు అవసరం ఉన్నా లేకపోయినా అనవసరమైన ఆపరేషన్లు లక్షల రూపాయల దోపిడీలు ప్రజలకు జరుగు తున్న అన్యాయం ప్రజలందరూ జాగ్రత్త వహించి మసులుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. కల్తీ ముందులపై ప్రజలు జాగ్రత్త వహించాలని బిపి షుగర్ వ్యాధులు హార్ట్ కంప్లైంట్లు నరాల వ్యాధులు క్యాన్సర్ వ్యాధులు స్పైన్ ఆపరేషన్లు బ్రెయిన్ ట్యూమర్లు హైబీపీ వల్ల బ్రెయిన్ డెమరేజ్ లు మహిళలకు అనేక రకాల గైనకాలజీ ఆపరేషన్ లు ఈ విధంగా అనేక రకాల వ్యాధులతో ప్రజలు అల్లాడుతుంటే అవసరము ఉన్నా లేకపోయినా రక్త పరీక్షలు స్కానింగ్లు అవసరం లేని శస్త్ర చికిత్సలు గుండె శస్త్ర చికిత్సలు 55 శాతం గర్భాశయం తొల గింపు 48 శాతం క్యాన్సర్ ఆపరేషన్లు 47% మోకాళ్ళ మార్పిడి 48% సిజేరియన్లు డెలివరీ లు 45% భుజం వెన్నెముక మొదలైన మరెన్నో ఆపరేషన్లు నకిలీ లేదా అవసరం లేనివి రాష్ట్రంలో అనేక కార్పొరేట్ హాస్పిటల్స్ లో కోట్ల రూపాయలు వేతనాల రూపంలో తీసుకుంటున్న డాక్టర్లు చేస్తున్న రికమండేషన్లు వల్ల జరుగుతు న్నాయని ప్రజల జీవితాలతో ఆటలాడు కుంటున్నారని డబ్బు కట్టలేని నిరుపేదలు ప్రాణాలు పోగొట్టు కుంటున్నారని దీనికి వ్యతిరేకంగా మెడికల్ మాఫియాకు వ్యతిరేకంగా కల్తీ మందులు ఇంజక్షన్లు డ్రగ్ అధికారులు అవినీతిపై సిపిఐ చేస్తున్న పోరాటం లో ప్రజలందరూ కలిసి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి బాబురావు సత్యనారాయణ రాజు,చెరుకుపల్లి నిర్మల రైతు సంఘం జిల్లా నాయకులు ఉలవల పూడి రాము, ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మరి బాబు వైదన వెంకట్ రాయబారం వందనం, బాలయ్య చౌటు పల్లి నాగేశ్వరావు షేక్ మస్తాన్ ఎస్ సాంబయ్య పెట్టంబండ వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సిజెఐ పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తులు, అధికారులు



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** రాష్ట్ర రాజధాని అమరావతిలో ఆదివారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన, ప్రారంబోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటున్నందున అక్కడి ఏర్పాట్లును శనివారం ఎ.పి. జ్యుడీషియల్ అకాడమీ గవర్నర్ల బోర్డు సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఎ. హరిహరనాధ శర్మ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై వీ ఎస్ బీ జీ పార్ధసారథి, రిజిస్ట్రార్ (అడ్మినిస్ట్రేషన్) వీ ఎస్ ఎస్ వీ ఎస్ ఎస్ శ్రీనివాస శర్మ, రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి శామ్యూలరావు, రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పరిశీలించారు. తుళ్లూరు మండలం పిచ్చుకలంకాయ పాలెం వద్ద ఎన్ 16 రోడ్డు సమీపంలో ఎ.పి జ్యుడిషియల్ అకాడమీ భవనం, హైకోర్టు సమీపంలో ఎపి హైకోర్టు గెస్ట్ హౌస్ శంకుస్థాపన ఏర్పాట్లు, హైకోర్టు జడ్జీల రెసిడెన్షియల్ ఎన్ క్లేవ్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను వారు పరిశీలించి అధికారులకు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాసులు, ప్రొటోకాల్ డైరెక్టర్ మోహనరావు,డీఎస్పీ మురళీకృష్ణ, సీఆర్డీఏ, పోలీస్, రెవెన్యూ , జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మిర్చి యార్డ్ వ్యాపార అభివృద్ధికి సహకరించండి

- వ్యాపారస్తులకు మిర్చి యార్డ్ పాలకవర్గం అధికారుల సహకారం ఉంటుంది
- గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్ర అప్పారావు

**గుంటూరు మేజర్ న్యూస్:** గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వ్యాపార అభివృద్ధిలో వ్యాపారుల పాత్ర చాలా కీలకమైనదని, ముఖ్యంగా ఇతర దేశాలతో వ్యాపారం చేసి ఎక్స్పోర్ట్స్ వ్యాపారస్తులు కీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్ర అప్పారావు పేర్కొన్నారు. గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా బాధ్యతలు తీసుకున్న కుర్ర అప్పారావు తొలిసారిగా గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి ఇతర దేశాలతో వ్యాపారం చేస్తున్న ఎక్స్పోర్ట్స్ ట్రేడర్స్ ను పిలిచి శనివారం మిర్చి యార్డులోనే సమీక్ష సమావేశం నిర్వహించారు. గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ తరఫున అధికారుల నుండి అదే విధంగా పాలంక వర్గం నుండి వ్యాపారస్తులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందుతాయని వారికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలను నియమ నిబంధనల మేరకు అందిస్తామని ఈ సందర్భంగా వాగ్దానం చేసినట్లుగా ఆయన తెలిపారు. గతంలో ఎలా ఉన్నారు ఎలా వ్యవహరించారు వ్యాపారాలు ఎలా జరిగాయి అనే విషయాలపై కూలంకషంగా చర్చించిన అనంతరం తన హాయంలో మాత్రం రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్యాపారాలు జరగాలని, ఆ వ్యాపారాలు కూడా లాభసాటిగానే ఉండాలని అందుకు అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం నుంచి అందించేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎప్పుడో జరిగిపోయిన విషయాలు గురించి తాను మాట్లాడబోవునని ప్రస్తుతం రైతులకు ఇబ్బంది కలిగించిన కలిగించే విధంగా వ్యవహరించిన నష్టం చేసిన మిర్చి యార్డు ఆదాయానికి ఇబ్బంది లేకుండానే చూడాలన్నారు.

# అబ్దుల్లాను సత్కరించిన సీఐ సాంబశివరావు

తెనాలి, మేజర్ న్యూస్ : విధి నిర్వహణతో పాటు ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడంలోనూ తన అంకితభావం కనపరుస్తున్నారు సీఐ సాంబశివరావు. తెనాలి త్రీ టౌన్ సీఐగా పనిచేస్తున్న సాంబశివరావు లాంగ్ రన్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న పల్నాడు జిల్లా వినుకొండకు చెందిన షేక్ అబ్దుల్లా లాంగ్ రన్ లో అనేక పతకాలు సాధించారు. సాంబశివరావు వినుకొండలో పనిచేసిన కాలంలో అబ్దుల్లా ప్రతిభను గుర్తించి మనోధైర్యాన్ని నింపి అనేక పథకాలు సాధించేందుకు తన ప్రోత్సాహం అందించారు. బెంగుళూరులో జరగనున్న లాంగ్ రన్ పోటీల్లో అబ్దుల్లా పాల్గొననున్నారు. అబ్దుల్లా ఇప్పటికే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక బంగారు పతకాలు సాధించడంతో పాటు 26 పతకాలు సాధించారు. ఈ మేరకు శనివారం అబ్దుల్లా ను సీఐ సాంబశివరావు అభినందించారు. బెంగళూరులో జరిగే పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జపాన్ లో జరగబోయే పోటీలకు అర్హత సాధించి దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందించాలని ఆకాంక్షించారు. జపాన్ లో జరగనున్న పోటీలకు వెళ్ళేందుకు తనవంతు ఆర్థిక సహాయం




అందిస్తానని సీఐ సాంబశివరావు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ కరీముల్లా ఉన్నారు.

# అంగలకుదురు వైన్స్‌లో చోరీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** మండలంలోని అంగలకుదురు గ్రామంలోని కేపీ వైన్స్ లో చోరీ జరిగింది. షాపు యజమాని ఉన్నం బాబు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం రాత్రి 10గంటలకు షాపు మూసివేశారు. ఉదయాన్నే వచ్చేసరికి వేసిన తాళం పగులగొట్టి ఉంది, లోపలికి వెళ్లి చూస్తే రాత్రి ఉంచిన రూ. 4వేలు నగదు ,సిగరేట్స్ ఇంకా కొన్ని మొత్తం రూ. 15వేలు విలువ చేసే సరుకు మాయమైంది. ఇటీవల కాలంలో వైన్స్ లో చోరీ జరగడం రెండోసారి అని యజమాని చెప్పారు. రూరల్ పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.




## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం

**పొన్నూరు, మేజర్ న్యూస్ :** పొన్నూరు మండలం మామిళ్ళపల్లి, దొప్పలపూడి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సైన్స్ డే సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఎగ్జామినేషన్ కిట్లను నగదును బహుకరించడం జరిగింది,ఈ కార్యక్రమంలో లో స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థులకు ప్రథమ బహుమతి 1116/- రు 550 మార్క్ లకు ఝునస్త్ర పైన వచ్చిన ప్రతి విద్యార్థికి 5,516/- రు వాసవి క్లబ్ సభ్యులు చేత బహుమతులు అందించడం జరిగింది. ఆకి. కిషోర్ మాట్లాడుతూ మాట్లాడుతూ విద్యార్థులు రాబోయే పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించి పాఠశాల పేరును నిలబెట్టాలని ఆకాంక్షించారు. పదవ తరగతి విద్యార్థులకు ముందుగా ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రెసిడెంట్ పోలిశెట్టి విజయ్ కుమార్ సెక్రటరీ వెలంపల్లి ప్రవీణ్ కుమార్ ట్రెజరర్ భయ్యా. సురేంద్ర విఎన్ఆర్ యస్ కేసిజియఫ్ రూపేష్, విఎన్ఆర్ సి ఆకి కిషోర్, వన్ జడ్‌సికే వంశీకృష్ణ, వి ఎన్ భావన్నారాయణ, విఎన్ గోద్రెజ్ శివ, మధుసూదన్, ఆకి వెంకటేశ్వరరావు, విజయ్, ప్రవీణ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పురాతన పౌరాణిక, సంస్కృతిక కళలను కాపాడుకోవాలి

- ఏపీ జెఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణాంజనేయులు చెవుల





**గుంటూరు మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రవీంద్ర భారతి అడిటోరియం వలె గుంటూరు రాజధానిలోనూ ఏర్పాటు చేసి పౌరాణిక కళాకారులను, సంస్కృతిక కళాకారులను ప్రోత్సాహం అందించాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరమ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చెవుల కృష్ణాంజనేయులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి విజయవాడ వారు సంయుక్తంగా శనివారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో 29 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెవుల కృష్ణాంజనేయులు మాట్లాడుతూ శ్రీ గణపతి మహత్యం (సన్నివేశం), గాయోపాఖ్యానం (వార్ సీను ), శ్రీ రమణజనేయ యుద్ధం, (వార్ సీను ), సత్యాహరిచంద్ర (అడవి సీను నుండి ) పౌరాణిక నాటకాలను ప్రదర్శించడం, వాటిని తిలకించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కళాకారులను ఏపీ లోనూ అత్యున్నత స్థాయిలో ప్రోత్సాహించాలసిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కళాకారులను గౌరవించి అందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కొరరు. అదే విధంగా గుంటూరు లోని శిల్ప కళామందిరం ను మరింతగా అభివృద్ధి చేయాలన్నారు. ఏ ఐ తో పాటు టెక్నాలజీ పెరిగిపోతున్న ఈ తరుణంలో వందల ఏళ్ళ నాటి కళను సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉందన్నారు. గుంటూరు లోనూ అంటున్నతమైన టెక్నాలజీ, సౌండ్ సిస్టమ్ తో అతి పెద్ద అడిటోరియం ను ఏర్పాటుకు జర్నలిస్ట్ అసోసియేషన్ తరుపున తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతపురం నిర్వాహకులు శ్రీజీవాసరావు ఆధ్వర్యంలో చెవుల కృష్ణ ఆంజనేయులు, అలాగే డాక్టర్ కె శిల్ప సింధుర, డాక్టర్ వి ప్రత్యూష్, డాక్టర్ పి పృథ్వి, తదితరులకి సన్మానం చేసారు.

## బిసి కాలనీలో కార్డన్ సెర్చ్

- 50 ద్విచక్ర వాహనాలు 4 ఆటోలు సీజ్

**తెనాలి, మేజర్ న్యూస్:** పట్టణంలోని బిసి కాలనీలో శనివారం పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. డీఎస్పీ జనార్ధనరావు నేతృత్వంలో పోలీసులో కాలనీలో ప్రతి ఇంటిని తనిఖీ చేశారు. వాహనాలు వాటి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 50 ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోలను సీజ్ చేశారు. అనుమానితులపై ఆరా తీసేశారు. గంజాయి వినియోగం మాదక ద్రవ్యాల నియంత్రణకు సహకరించాలని ప్రజలను కోరారు. డ్రగ్స్ వద్దు అంటూ కాలనీ వాసులతో ప్రతిజ్ఞ చేయించారు. పట్టణ సీఐలు రాములు నాయక్, మల్లిఖార్జునరావు, రూరల్ సీఐ నాయబ్ రసూల్ పలువురు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



# సైన్స్ దినోత్సవం ప్రదర్శనలను తిలకించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ పట్టణం ప్రభుత్వ బాయ్స్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల సైన్స్ నమూనాలను, ఆవిష్కరణలను జీవీ ఆసక్తిగా తిలకించారు. ప్రతి స్టాల్ వద్ద ఆగి, విద్యార్థులు చేసిన ప్రయోగాల గురించి అడిగి తెలుసుకున్నారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కులవివక్ష వ్యాఖ్యలు చేసిన జేఎన్యూ వైస్ చాన్సలర్ రాజీనామా చేయాలి

**- ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా కమిటీ డిమాండ్**

**గుంటూరు మేజర్ న్యూస్ :** జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం (జేఎన్యూ) వైస్ చాన్సలర్ శాంతిశ్రీ ధూలిపూడి పండిట్ 2026 ఫిబ్రవరి 16న ఒక పోడ్కాస్ట్‌లో చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహానికి దారితీశాయి. అణగారిన వర్గాల పోరాటాలను “బాధిత కార్డు”, “తాత్కాలిక మత్తు మందు”గా తక్కువ చేసి చూపడం ఏ విధంగా సమర్థించదగినది? ప్రజా విశ్వవిద్యాలయం అధిపతి ఇలాంటి కులవివక్ష వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగాన్ని అవమానించడం కాదా అని ప్రశ్నించారు. సమానత్వ నిబంధనలను అవసరం లేనివిగా పేర్కొనడం అంటే రిజర్వేషన్ వ్యవస్థను, చారిత్రాత్మక సామాజిక న్యాయ పోరాటాలను ప్రశ్నించడం కాదా అని మండిపడ్డారు. రోహిత్ వేములా వంటి విద్యార్థుల త్యాగాల ఫలితంగా వచ్చిన రక్షణాత్మక చర్యలను ఎందుకు తేలికగా తీసుకుంటున్నారు? అణగారిన వర్గాల విద్యార్థులు గౌరవంతో చదివే హక్కు అడిగితే అది “బాధిత భావనా”? ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా కమిటీ స్పష్టంగా ప్రశ్నిస్తోంది: రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన వ్యక్తి వాటినే ప్రశ్నిస్తే ఆమె ఆ పదవిలో కొనసాగడానికి వీలు లేదన్నారు. వైస్ చాన్సలర్ వెంటనే రాజీనామా చేయాలి. ఆమె చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. రాజీనామా చేయకపోతే, భారత రాష్ట్రపతి జోక్యం చేసుకుని ఆమెను పదవి నుండి తొలగించాలని కోరతమన్నారు. క్యాంపసులు సమానత్వం, గౌరవం, న్యాయం నిలిచే ప్రదేశాలుగా ఉండాలి. కులవివక్షకు స్థానం లేదు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే పవన్ కుమార్, షేక్ సమీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు యశ్వంత్, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ మున్సిపల్ హైస్కూల్ నందు సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం

- సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభిస్తున్న ప్రధానోపాధ్యాయులు : కాకుమాను లాజర్ బాబు
- విద్యార్థులు తయారు చేసిన పరికరాలను పరిశీలిస్తున్న విద్యాశాఖ అధికారి : పి. రాజు



**పొన్నూరు మేజర్ న్యూస్ :** జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా పొన్నూరు పట్టణం లోని నేతాజీ నగర్ మున్సిపల్ హై స్కూల్ నందు ప్రధానోపాధ్యాయులు కాకుమాను. లాజర్ బాబు అధ్యక్షతన సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి పి. రాజు పాల్గొన్నారు. ఇతర పాఠశాల నుండి కూడా విద్యార్థులు వచ్చి తిలకించేలా కార్యక్రమం ఏర్పాటు చేశారు. విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించిన అనేక సైన్స్ నమూనాలను ప్రదర్శించడం జరిగింది. పాఠశాలలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా వ్యాసరచన, వకృత్వము, డ్రాయింగ్ పోటీలను కూడా నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు . ఎగ్జిబిషన్లో పాల్గొన్న ప్రదర్శనలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుపొందిన విద్యార్థులకు విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు సిహెచ్. నాగ శ్రీనివాసరావు , అదే బుజ్జి, ఏ. పద్మావతి, వి ఎన్ కే కుమారి , శిరీష , జియా ఉల్ హక్ పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హిందూ ఫార్మసి కళాశాలలో ఘనంగా జాతీయ సైన్సు దినోత్సవ వేడుకలు




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ఫార్మాసుటికల్ కెమిస్ట్రీ డిపార్టుమెంటు మరియు ఇక్యాక్ సంయుక్తంగా శనివారశీ నేషనల్ సైన్సు డే వేడుకలు ఘనంగా జరిపినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగ భూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి జాతీయ సైన్సు డే ప్రాముఖ్యతను గురించి తెలియచేశారు. కళాశాల గౌరవ చైర్మన్ డాక్టర్ మన్నవ రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ సర్ సి.వి. రామన్ గారు పరిశోధనలు చేసి నోబెల్ బహుమతి పొందిన రామన్ ఎఫెక్ట్ ను గురించి విద్యార్థులకు తెలియ చేశారు. కళాశాల పాలక మండలి సభ్యులు ఎస్.వి.ఎస్. లక్ష్మి నారాయణ అంతరిక్ష రంగం, ఔషధరంగం లో పరిశోధనలు చేసి పేరు పొందిన భారతీయ శాస్త్ర వేత్త లను గురించి విద్యార్థులకు తెలియ చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన హిందూ కళాశాల విశ్రాంత ఫిజిక్స్ లెక్చరర్ మాగంటి చంద్ర శేఖర్ భారత దేశంలో వాతావరణ కాలుష్యం తగ్గాలంటే అధిక సంఖ్యలో గోవులను పెంచాలని సూచించారు. గో మూత్రం, ఆవు పాల ఔషధ లక్షణాల పై జపాన్ మరియు చైనా లో జరుగుతున్న పరిశోధనలు గురించి విద్యార్థులకు తెలియచేశారు. హిందూ ఫార్మసీ కళాశాలలో కూడా అలాంటి పరిశోధనలు చేయాలని వాటికి అవసరమైన ఆర్థిక సహాయం అందచేస్తామన్నారు. కళాశాల వైస్ చైర్మన్ ప్రముఖ పల్మనాలజిస్ట్ డాక్టర్ ఆర్. రామకృష్ణ మాట్లాడుతూ క్షయ వ్యాధి, అల్సర్ తదితర వ్యాధుల చికిత్సకు నూతనంగా ప్రవేశ పెట్టిన ఔషధాలు, వాటి ఉపయోగాలను గురించి తెలియ చేశారు. సైన్సు డే ప్రోగ్రాం కన్వీనర్, రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. గోవిందరాజన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రతిపాదించిన థీమ్ “ఉమెన్ ఇన్ సైన్సు కాటలైజింగ్ వికసిత్ భారత్’ అనే అంశం గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన వివిధ అంశాలపై పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథిని శాలువా, మొమెంటో తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# టైలర్ల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- చీఫ్ విప్ జీవి ఆంజనేయులు**




**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ టైలర్ అసోసియేషన్ కి 5 సెంట్లు స్థలం అందిస్తాం టైలర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అన్నారు. ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా వినుకొండ టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవను ఏర్పాటు చేసిన సభకు చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలిత కుట్టుమిషన్ సృష్టికర్త ఎలియన్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ టైలర్లు అందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. టైలర్ల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహిళా టైలర్లకి కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి, ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వినుకొండ టైలర్స్ అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణానికి అవసరమైన ఐదు సెంట్లు స్థలాన్ని తప్పనిసరిగా అందిస్తానని, అంతేకాకుండా అసోసియేషన్ బిల్డింగ్ నిర్మాణానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చీఫ్ విప్ జీవి వెల్లడించారు. కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ నాయకులు, టైలర్లు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమంకోసమే “సూపర్ సిక్స్”

**ప్రభుత్వ చీఫ్ విప్ జీవి**





**వినుకొండ మేజర్ న్యూస్:** పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో చీఫ్ విప్ జీవీ ఏడాదికి 33 వేలకోట్లు ఖర్చుచేస్తున్నామని వెల్లడి గిరి ప్రదక్షణ రోడ్డుకు శంకుస్థాపన రాష్ట్రంలో ఉన్న పేదల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని 16వ వార్డులోని చౌడేశ్వరీమాత ఆలయ వీధిలో పింఛను లబ్ది దారులకు చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పింఛన్లు పంపిణీ లబ్ధి దారుల ఇళ్ళకు వెళ్ళి వారిని ఆప్యాయంగా పలకరించిన జీవీ ఆంజనేయులు ప్రతినెలా పింఛను అందుతున్న తీరు పై లబ్ధి దారులతో ముచ్చటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పింఛన్లు పెంపుతో ఆయా కుటుంబాల్లో జరుగుతున్న లబ్ధిని పేదలు జీవీకి వివరించారు. పింఛన్ల పంపిణీ అనంతరం వినుకొండకు గిరి ప్రదక్షణ రోడ్డు పనులకు జీవీ ఆంజనేయులు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. గిరి ప్రదక్షణ రోడ్డు ఏర్పాటుకు కాల వ్యవధి, రోడ్డు నిర్మాణ నాణ్యత, అంచనా వ్యయంపై అధికారులతో చర్చించారు. జీవీ ఆంజనేయులు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు పేద ప్రజలకు చేరుతున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 62 లక్షల మంది పింఛను లబ్ధి దారులకు నెలకు రూ.2,709 కోట్లు చొప్పున ఏటా రూ.33 వేల కోట్లు పింఛన్లకు ఖర్చుచేస్తున్నట్లు చెప్పారు. మహిళలకు ఉచితగ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, తల్లికి వందం వంటి పథకాలకు సుమారు రూ.70వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. మరో రెండు నెలల్లో అర్హులైన వారికి నూతన పెన్షన్లు పంపిణీ చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాటల మనిషి కాదు వినుకొండ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డయాలసిస్ యంత్రాలు సమకూర్చుతామని మాట ఇచ్చారని వారం గడవక ముందే జీవో విడుదలైందని, వినుకొండకు 5 డయాలసిస్ యంత్రాలు మంజూరయ్యాయని జీవీ వెల్లడించారు. ముఖ్యమంత్రి మాటల మనిషి కాదని, చేతల మనిషి అని ఈ సంఘటన రుజువు చేసిందన్నారు. వినుకొండ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతామని, పూర్ణోదయ స్కీమ్ పల్నాడు జిల్లాను కూడా చేర్చనున్నారని, తద్వారా రైతులు ఎకరాకు లక్ష రూపాయల వరకు ప్రభుత్వసాయం అందుతుందన్నారు. పల్నాడు జిల్లాలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల శాసనసభ్యులు, ఎంపీ, ఇన్చార్జి మంత్రితో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించనున్నారని, పల్నాడుజిల్లా మహర్దశకు ఈ సమావేశం ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఆధ్యాత్మిక కేంద్రంగా వినుకొండ కొండను తీర్చిదిద్దుతా జీవీ వినుకొండ కొండపై వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వరస్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు తాను కట్టుబడి ఉన్నానని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సహకారంతో కొండపై ఆలయ పునఃర్నిర్మాణం పూర్తి చేయటంతోపాటు, ఘాట్ రోడ్డు, గిరి ప్రదక్షణ రోడ్డు ఏర్పాటు చేసి ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా వినుకొండ కొండను నిలబెడతామన్నారు. ప్రభుత్వం, భక్తుల సహకారంతో పనులన్నీ త్వరితగతిన పూర్తవుతాయని జీవీ ఆంజనేయులు ధీమా వ్యక్తం చేశారు. కొండపై నిత్య అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అమ్మ ఛారిటబుల్ ట్రస్టు గురువు జ్ఞాన ప్రసన్న స్వామిని జీవీ ఆంజనేయులు ప్రత్యేకంగా అభినందించారు. గిరి ప్రదక్షణ, ఘాట్ రోడ్డు నిర్మాణం, ఆలయ పునఃనిర్మాణంలో సంకల్పం తీసుకొని, ఆయల కమిటీకి తగు సహకారం అందించాలని బాబాని జీవీ ఆంజనేయులు కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గజ వాహనంపై నరసింహుడు







**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన శనివారం రాత్రి స్వామివారు గజ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అర్చక స్వాములు స్వామివారి ఉత్సవ మూర్తులను వాహనంపై అధిష్టింప చేసి రంగు రంగు పూలమాలు, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఆ విద్యుత్ కాంతుల మధ్య పెండ్లి కుమారుడైన నరసింహుడు దేదీప్యమనంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవస్థానం ప్రధాన అర్చకులు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. ఉత్సవ విశిష్టతను శ్రీనివాస దీక్షితులు వివరించారు. స్వామి తనని రక్షించాడనే కృతజ్ఞతతో గజరాజు స్వామివారికి వాహనమయ్యాడన్నారు. గజము అష్టమంగళములలో ఒకటన్నారు. గజవాహన రూఢూడైన శ్రీ స్వామిని దర్శించిన వారికి, స్వామి వారు అష్టైశ్వర్యములు అనుగ్రహిస్తారన్నారు. గజవాహన ఉత్సవమును దర్శించిన మొసలి బారి నుండి తన భక్తుడైన గజేంద్రుని రక్షించిన విధముగా, సంసారం అనే మొసలి బారి నుండి తన భక్తులను కాపాడి, రక్షించి, ముక్తిని, మోక్షాన్ని, శుభములను కలుగచేస్తారన్నారు. గ్రామోత్సవం తోలుత దేవస్థానం నాలుగు మాడవీధులలో నిర్వహించి, అనంతరం మెయిన్ బజార్ మీదుగా మిద్దె సెంటర్ కు సాగింది. విచిత్ర వేషధారణలు, బాణాసంచా పేలుళ్లు, మేళతాళాలు, కనక తప్పట్లు, తీన్మార్ ల మధ్య ఉత్సవం నిర్వహించారు. ఆయా సెంటర్లలో భక్తులు పెద్ద సంఖ్యల హాజరై స్వామివార్లను దర్శించుకుని, టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఉత్సవానికి పాత మంగళగిరి శ్రీ పద్మశాలీయ సంఘం కైంకర్యపరులుగా వ్యవహరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవస్థానం ఎదుట శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కళావేదికపై నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దేవస్థాన సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి కోగంటి సునీల్ కుమార్, ధర్మకర్తల మండలి పర్యవేక్షించారు.

## 7వసారి ముందుగా పింఛన్

- ఈ ఏడాది కూటమి ప్రభుత్వం హ్యాట్రిక్
- ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 90% పంపిణీ : ఎంపీడీవో విష్ణు చిరంజీవి

**మాచవరం మేజర్ న్యూస్ :** అవ్వ తాతలు, ఏ ఆధారం లేని ఆడబిడ్డలు దియాంగులకు ముందుగానే పెన్షన్ పండగ వచ్చింది. ఈ ఏడాది వరుసగా మూడు నెలల నుంచి లబ్ధిదారులకు ఒకరోజు ముందుగానే పెన్షన్ను నగదు అందజేసి కూటమి ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టింది. మార్చి 1న ఆదివారం కావడంతో శనివారమే ప్రభుత్వం పెన్షన్లు పంపిణీ చేసిందని రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ యామని రామారావు, టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, బిజెపి మండల కన్వీనర్ పెరుగు రామయ్య, జనసేన మండల ప్రధాన కార్యదర్శి వంటరి హనుమంతరావు, మండలటిడిపి క్లస్టర్ ఇంచార్జి యడ్లపల్లి రామారావు, మండల తెలుగు యువత షేక్ హాసన్ వలి లు తెలిపారు. మాచవరం మండలంలో 90% పెన్షన్ పంపిణీ చేయడం జరిగింద ని ఎండిఓ విష్ణు చిరంజీవి, డిప్యూటీ ఎంపీడీవో ఓయ్ పిఏ ప్రసాద్ లు తెలిపారు.



మాచవరం మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం తెల్లవారుజాము నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. ఆయా గ్రామాల్లో సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ ద్వారా నేరుగా లబ్ధిదారులకే ఈ పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు ఇందులో భాగంగా మాచవరం గ్రామంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ పెన్షన్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకటో తారీకు ఆదివారం కావడంతో ముందు రోజే ఈ పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు శనివారం సాయంత్రం వరకు పెన్షన్లు పంపిణీ చేసి మిగిలినవి ఆదివారం కూడా లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు పలు శాఖల అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జీ కే 27వ వార్షికోత్సవం కరస్పాండెంట్ చెన్నకేశవులు



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరంలోని జీకే పబ్లిక్ స్కూల్లో శనివారం 27వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటల పోటీ నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ గంధం చెన్నకేశవులు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చెన్నకేశవులు మాట్లాడుతూ గంధం కోటయ్య పేరు మీద స్థాపించిన జీకే ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాల అధిరోహించడానికి ఈ పాఠశాల ఎంతో ఉపయోగపడింది పేద విద్యార్థులకు కూడా ఈ విద్యా సంస్థ ఉపయోగపడిందని ఆయన పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా మాచవరం మండలంలో మెరుగైన విద్యతో పాటు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేసిన జీకే విద్యాసంస్థలు సేవలు మరువలేమని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గంధం శ్యామ్ కుమార్, ఉపాధ్యాయులు వెంకటరావు,ఆంజనేయులు, పతి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.